నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం 23 మే 2023

వడ్లు కొనాలంటూ రైతుల నిరసన







నవతెలంగాణ-సిద్దిపేట రూరల్ : వడ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని పుల్లూరు గ్రామానికి చెందిన పలువురు రైతులు సిద్దిపేట ముస్తాబాద్ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పీఏసీఎస్ సెంటర్ ప్రారంభించి 20 రోజులు గడుస్తున్నా వడ్ల కొనుగోలులో వేగం పెంచట్లేదన్నారు. రోజుకు ఒక లారీని మాత్రమే పంపడంతో తీవ్ర జాప్యం కలుగుతోందన్నారు. వర్షం పడితే పెద్ద ఎత్తున నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. నాన్ లోకల్ హమాలీలకు, లోకల్ హమాలీలకు మధ్య గొడవ వల్ల కొనుగోలులో జాప్యం జరుగుతోందన్నారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదన్నారు. గ్రామంలో బొడ్రాయి పండుగ జరుగుతున్న నేపథ్యంలో కొనుగోలులో వేగం పెంచాలని కోరారు. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు అక్కడికి చేరుకొని రైతులను చదరగొట్టారు. అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

రైతులను మోసగిస్తున్న రైస్‌మిల్ యజమాని

నవ తెలంగాణ టేక్మాల్: రైస్‌మిల్ యజమాని మోసగిస్తున్నాడని ఆరోపిస్తూ సోమవారం టేక్మాల్ మండలం వేల్పుగొండ గ్రామంలోని ఐకేపీ సెంటర్ వద్ద రైతులు రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. రోడ్డుకిరువైపులా పెద్ద ఎత్తున ముళ్ల పొదలు, రోడ్డుపై రాళ్లు వేసి గంటల తరబడి ఆందోళన చేశారు. అధికారులకు ఫోన్ చేసినా ఎవ్వరూ స్పందించలేదు. తూకం వేసేప్పుడు ఒక బస్తాకు 42 కిలోల 200 గ్రాములు పెట్టాలని ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఐకేపీ సెంటర్ ప్రారంభోత్సవంలో పేర్కొన్నారు. ఏపీఎం అండదండలతో ఐకేపీ సెంటర్ నిర్వాహకులు రైస్‌మిల్ దళారులు కుమ్మక్కై రైతుల పొట్ట కొడుతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం క్వింటాల్‌కు 10 కిలోల తరుగు తీస్తున్నారని అన్నారు. ఎంపీడీవో భారతి, స్పెషల్ ఆఫీసర్ జమ్లా నాయక్, ఎస్సై రమేష్ రైతులకు నచ్చజెప్పడంతో రైతులు ధర్నా విరమించారు.

మూడు రోజులకోసారి లారీ

నవతెలంగాణ - నిజాంపేట

మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో ధాన్యం ఎండబోసి రైతులు దాదాపు 15 రోజుల నుండి రాత్రి అనక పగలనకా వడ్ల రాశుల దగ్గర పడుకొని ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మూడు రోజులకోసారి లారీలు రావడంతో ఎక్కడ పోసిన ధాన్యం కుప్పలు అక్కడనే నిల్వ ఉన్నాయి. అకాల వర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోతున్నారు. ఇకనైనా జిల్లా సివిల్ సప్లై అధికారులు వెంటనే స్పందించి ప్రతిరోజు లారీలను వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని రైతులు వేడుకుంటున్నారు. లేనిపక్షంలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేస్తామని రైతులు హెచ్చరించారు.

దద్దరిల్లిన కలెక్టరేట్లు



- మండుటెండల్లో ఆందోళన
- పోలీసుల తోపులాటలో సొమ్మసిల్లిన వీవోఏలు
- 36 రోజులుగా సమ్మె
- సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట కలెక్టరేట్ల ముట్టడి
- సీఐటీయూ నాయకులు, వీవోఏల అరెస్టు

ప్రభుత్వం వీవోఏల సమస్యలు పరిష్కరించాలి: సీఐటీయూ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఇందిరాక్రాంతి పథంలో పని చేస్తున్న వీవోఏల సమ్మె పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా కలెక్టరేట్లను ముట్టడించారు. సోమవారం వీవోఏల ముట్టడితో మూడు జిల్లాల కలెక్టరేట్లు దద్దరిల్లాయి. మండుటెండల్లో వందలాది మంది వీవోఏలు భారీ ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. నిప్పుల కొలిమిలా మండుతున్న ఎండల్ని సైతం లెక్కచేయకుండా గంటల తరబడి ఆందోళన చేశారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ 36 రోజులుగా సమ్మె చేస్తున్న వీవోఏల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి అనుసరిస్తోంది. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలనే ప్రధాన డిమాండ్‌తో చేస్తున్న ఆందోళన కలెక్టరేట్ల ముట్టడితో తీవ్రరూపం దాల్చింది. సంగారెడ్డి, మెదక్ సిద్దిపేట జిల్లాల్లో వందలాది మంది ఐకేపీ వీవోఏలు కలెక్టరేట్ల ముట్టడిలో పాల్గొన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకోవాలని పోలీసులు ప్రయత్నించారు. ఆందోళనలకారుల్ని తోసివేసి లాక్కెళ్లి వాహనాల్లో పడేసి అరెస్టు చేశారు. తోపులాటతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఎండల్లో ఆందోళన చేస్తున్న వీవోఏలను పోలీసులు తోసేయడంతో కొందరు అస్వస్థతకు గురయ్యారు. అధికారులకు వినతి పత్రం ఇచ్చారు.

ఐకేపీ వీవోఏలు 36 రోజులుగా సమ్మె చేస్తున్నారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రూ.10 లక్షల భీమా సదుపాయం కల్పించాలని, గుర్తింపు కార్డులివ్వాలని కోరుతూ తెలంగాణ ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం(సీఐటీయూ) ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాల ఎదుట ధర్నాలు, దీక్షలు చేపట్టారు. 36 రోజులుగా టెంట్లు వేసుకుని ఆందోళన కొనసాగిస్తున్నారు. వంటావార్పు నిర్వహించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, సీఎం కేసీఆర్‌లకు లేఖలు రాశారు. అధికారులకు వినతిపత్రాలిచ్చారు. అయినా ప్రభుత్వం వీవోఏల సమ్మె గురించి పట్టించుకోకపోవడంతో సోమవారం కలెక్టరేట్లను ముట్టడించారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లా కేంద్రాల్లో జరిగిన కలెక్టరేట్ల ముట్టడిలో వేలాది మంది వీవోఏలు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో తీవ్ర ఉద్రిక్తత

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐకేపీ వీవోఏల కలెక్టరేట్ల ముట్టడిలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వందలాది మంది వీవోఏలు కలెక్టరేట్‌కు తరలివచ్చారు. రెండు గంటల పాటు మండుటెండల్లోనే ముట్టడి చేశారు. సమస్యల్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చే వరకు తమ ముట్టడిని ఆపేది లేదంటూ వీవోఏలు తమ ఆందోళన కొనసాగించారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రగతి భవనాన్ని కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు. వీవోఏల ముట్టడిని అడ్డుకునే ప్రయత్నంలో పోలీసులు తోపులాటకు దిగారు. ఆందోళన చేస్తున్న సీఐటీయూ నాయకులు, వీవోఏలను అడ్డుకుని అరెస్టు చేసేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు, వీవోఏల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఎండల్లో గంటల తరబడిగా ఆందోళన చేస్తున్న వీవోఏలను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేసేందుకు లాక్కెల్లడంతో పలువురు వీవోఏలు సొమ్మసిల్లిపడిపోయారు. వారిని వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, నాయకులు నాగేశ్వర్‌రావు, బాబురావు, వీవోఏల నాయకులును పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత కూడా వీవోఏలు ముట్టడి కార్యక్రమాన్ని కొనసాగించారు. అక్కడే బైఠాయించి అక్కడి నుంచి కదిలేది లేదంటూ స్పష్టం చేశారు. అధికారులు వచ్చి హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో డీఆర్‌డీఏ ఏపీడీ ఆందోళనకారుల వద్దకొచ్చి వినతి పత్రం తీసుకున్నారు. తమ పరిధిలో ఉన్న సమస్యల్ని పరిష్కరిస్తామని, మిగతా సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో వీవోఏలు తమ ఆందోళనలను విరమించారు.

మెదక్, సిద్దిపేటలో ముట్టడి

వీవోఏల సమ్మె పోరాటాన్ని ప్రభుత్వం పట్టించుకోవట్లేదు. 36 రోజులుగా సమ్మె చేస్తూ వివిధ రూపాల్లో తమ నిరసనను వ్యక్తం చేశారు. వినతి పత్రాలిచ్చారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో వీవోఏలు కలెక్టరేట్లను ముట్టడించారు. మెదక్ జిల్లాలో వందలాది మంది వీవోఏలు సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లారు. కలెక్టరేట్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో గేటు వద్ద బైఠాయించి ఆందోళన చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేందర్‌రెడ్డి, బసవరాజ్ పాల్గొన్నారు. సిద్దిపేట జిల్లాలో వీవోఏలు కలెక్టరేట్ ముట్టడి చేశారు. వందలాది మంది వీవోఏలు పాల్గొన్నారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి, జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య పాల్గొన్నారు.









కాటేజీల మరమ్మతు త్వరగా పూర్తి చేయాలి

కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణానికి 5 కిలోమీటర్ల దూరంలో గల సంగాపూర్ గ్రామ పరిధిలో గల గజ్వేల్ అర్బన్ పార్క్‌లో కాటేజీల మరమ్మతులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. సోమవారం గజ్వేల్ అర్బన్ పార్క్ లో ఆయన వాకింగ్ ద్వారా పనులను పరిశీలించారు. వాకింగ్ ట్రాక్, వాచ్ టవర్, కాటేజీలు అర్బన్ పార్కులో సందర్శకులను ఆకర్షించడం కోసం... మార్నింగ్ వాకర్స్ కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. రెండు కోట్ల రూపాయల రూర్బన్ మిషన్ నిధులతో పార్కులో ఏర్పాటు చేసిన 12 కాటేజీలను పరిశీలించి ఇప్పటికే కోటి 50 లక్షల రూపాయలు వ్యయం చేసి నిర్మించిన కాటేజీలను అత్యాధునికంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. అదనపు నిదులతో మరమ్మత్తులు చేసి, ఫర్నిచర్ ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు, ప్రజలకు అహ్లాదపరిచే విదంగా గార్డెన్ ను పెంచి త్వరలో సందర్శకులకు అందించేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా సందర్శకులను అధిక సంఖ్యలో ఆకర్షించేలా పార్కులో గల విశేషాలపై రాజీవ్ రహదారి వెంబడి ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ప్రతిరోజు స్థానిక ప్రజలు సందర్శించేలా ప్రచారం చేయడంతో పాటు మార్నింగ్, ఈవెనింగ్ వాకర్స్ కోసం వసతులు కల్పించాలని సైక్లింగ్ కోసం ప్రత్యేక సైకిళ్లను ఏర్పాటు చేసి అందుబాటులో ఉంచాలని అన్నారు. జిల్లా అటవీశాఖ అదికారి శ్రీనివాస్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కిరణ్ కుమార్, ఫారెస్ట్ సెక్షన్ మరియు బీట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నాన్ స్పౌజ్ టీచర్ల పోస్ట్ కార్డుల ఉద్యమం



నవ తెలంగాణ - సిద్దిపేట

ఉపాధ్యాయ బదిలీల్లో స్పౌజ్ పాయింట్లు తొలగించాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా నాన్ స్పౌజ్ టీచర్స్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పద్మా రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం స్పౌజ్ పాయింట్లు తొలగించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు, మున్సిపల్ ఐటి శాఖ మంత్రి రామారావు, రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులు దేవసేనకి పోస్ట్ కార్డుల ద్వారా విజ్ఞప్తి చేశారు. పరిపాలన సౌలభ్యం కోసం పది జిల్లాలను 33 జిల్లాలుగా మార్చడంతో, జిల్లాల పరిధి తగ్గిందని, అలాంటప్పుడు స్పౌజ్ పాయింట్లు అవసరం లేదని, తొలగించాలని కోరారు. భార్యాభర్తలైన ఉద్యోగులు ఇద్దరినీ ఒకేచోట ఉంచాలనుకున్నప్పుడు స్పౌస్ పాయింట్లు అవసరం లేదని, వారిని ఎక్కడైనా ఒకే చోట ఉంచవచ్చన్నారు. నాన్ స్పౌస్ జీవిత భాగస్వామి వ్యవసాయం, ఇతర స్థలాలు మార్చడానికి వీలుకాని వృత్తిలో ఉన్నప్పుడు ఆ ఉద్యోగిని తన భాగస్వామి దగ్గరకు సర్దుబాటు చేయాలన్నారు. స్పౌజ్ లకు ప్రభుత్వం రివర్స్ స్పౌస్ అవకాశం ఇస్తే వినియోగించుకోలేని వారికి 10 పాయింట్లు అవసరం లేదన్నారు. స్పౌస్ పాయింట్ల వల్ల 25 సంవత్సరాలకు పైగా ఇబ్బందులు పడుతున్న నాన్ స్పౌజ్ ఉద్యోగులకు స్పౌజ్ పాయింట్లు తొలగించి న్యాయం చేయాలని పోస్ట్ కార్డుల ద్వారా అందరికీ విజ్ఞప్తి చేశారు. దేవరుషి, రామస్వామి, జనార్దన్ రెడ్డి, బిక్షపతి, మల్లారెడ్డి, రామస్వామి, సాదత్ అలి, శ్రీనివాస్, సురేష్ కుమార్, గణపతి, వెంకట నరసింహులు, నాగేందర్, రమేష్, రాజేందర్, బాలకిషన్, రవీందర్, తిరుమలేశ్, రాంగోపాల్ రెడ్డి, శ్రీకాంత్, గణేష్, విఠల్, పద్మ, సుజాత, లలిత, రమేష్ తదితరులు పాల్గొన్నారు

చేపలకు వేటకు వెళ్లి ఇద్దరి మృతి





నవతెలంగాణ- చేగుంట

చేపల వేటకు వెళ్లి ఇద్దరు మృతి చెందిన సంఘటన చేగుంట మండల కేంద్రంలోని మామిడి కుంటలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన బొక్క యాదగిరి, గేటు మల్లేశం ఇద్దరు కలిసి ఆదివారం సాయంత్రం ఇంటి నుంచి బయలుదేరి ఉదయం ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వ్యవసాయ పొలాలు, బంధువుల వద్ద వెతికారు. ఆచూకీ దొరకకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు వారి సెల్ నెంబర్ ఆధారంగా లోకేషన్ గుర్తించారు. చేగుంట మామిడికుంట శివారులో ఇద్దరు వ్యక్తుల బట్టలు చెప్పులు, బండి లభ్యమయ్యాయి. వాటి ఆధారంగా కుంట సమీపంలో చూడగా ఓ వ్యక్తి నీళ్లలో తేలి కనిపించాడు. గజఈతగాళ్ల సహాయంతో బొక్క యాదగిరి, గేటు మల్లేశం ఇద్దరు శవాలను బయటకు తీశారు. మృతుడు యాదగిరికి భార్య సిద్దమ్మ, ఇద్దరు పిల్లలు కొడుకు దిలీప్, కూతురు దీక్షిత, బొక్క యాదగిరికి భార్య లక్ష్మి, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. ఈ మేరకు చేగుంట ఎస్సై పోచయ్య కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. శవాలను పోస్టుమార్టం నిమిత్తం రామయంపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



నవతెలంగాణ-తొగుట

రేణుకా ఎల్లమ్మ జమదగ్ని వార్షికోత్సవం లో భాగంగా సోమవారం పెద్ద మాసాన్‌పల్లిలో పోచ మ్మ బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో పోతరాజుల విన్యాసాల మధ్య బోనాలను ఊరేగించారు. భక్తిశ్రద్ధలతో పోచమ్మతల్లికి బోనాలు సమర్పించారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి



నవ తెలంగాణ రాయపోల్

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కాళ్ల కృష్ణ(30) వ్యవసాయం కూలీ పని చేసుకుంటూ జనం సాగిస్తుంటాడు. ఇతనికి 2 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఒక కూతురు ఉంది. గ్రామంలో వారి బంధువులు చనిపోవడంతో దశదినకర్మ సందర్భంగా కొత్తపల్లి గ్రామంలోని పెద్ద చెరువులో స్నానాలు చేయడానికి వెళ్లారు. అక్కడ స్నానం చేస్తున్న సందర్భంలో ప్రమాదవశాత్తు కృష్ణ జెసిబి గుంతలో పడి నీట మునిగిపోయాడు. అక్కడే ఉన్న మరికొందరు కృష్ణ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చివరికి మృతదేహం లభించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య భాగ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు.

భాగ్యరెడ్డి వర్మ గొప్ప సామాజికవేత్త

జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ కొండపాక

భాగ్యరెడ్డి వర్మ గొప్ప సామాజికవేత్త అని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో తొలితరం సామాజిక ఉద్యమకారుడు, హైదరాబాదులో అంటరానితనం నిర్మూలనకు అనేక సామాజిక ఉద్యమాలను నిర్వహించిన సామాజిక ఉద్యమకారుడు ఎం.భాగ్యరెడ్డి వర్మ 135 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అదనపు కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. దళిత జాతి అభ్యున్నతి కోసం తన జీవితాంతం పోరాడిన గొప్ప సామాజికవేత్త భాగ్యరెడ్డి వర్మ అని అన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ లక్ష్మి కిరణ్, కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి









నవతెలంగాణ-మెదక్ రూరల్

ప్రజావాణిలో వచ్చే వినతులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అదనపు కలెక్టర్ రమేష్‌తో కలిసి 46 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రధానంగా ధరణి, భూ సమస్యలు, సర్వే వంటి వినతులతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పింఛన్లు కావాలని ఆర్జీలు వచ్చాయి. అదేవిధంగా జిల్లా పంచాయతీ, కార్మిక శాఖ, విద్యుత్, పౌర సరఫరాలు, మునిసిపాలిటీ తదితర శాఖలకు సంబంధించి వచ్చిన వినతులను ఆయా శాఖాధికారులకు అందజేస్తూ తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే ఎంతో నమ్మకంతో ప్రజలు వ్యయప్రయాసాలతో ప్రజావాణికి వస్తారని, సమస్యలను సావధానంగా విని పరిష్కరించాలని, లేనిచో పరిష్కార మార్గాలు చూపాలని హితవు చెప్పారు. వినతులపై తీసుకున్న చర్యలపై ప్రజావాణి వెబ్‌సైట్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఈఓ రాధాకిషన్, జిల్లా వ్యవసాయాధికారి ఆశా కుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శశిభూషణ్, ఫిషరీష్ ఏ.డి. రజిని, మెప్మా పిడి ఇందిరా, ఆబ్కారీ శాఖాధికారి రజాక్, డా. నవీన్, డి.ఎల్ పిఓ రాజేంద్ర ప్రసాద్, కలెక్టరేట్ ఏ.ఓ. యూనుస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-సంగారెడ్డి: కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 47 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ ఆర్జీలు సమర్పించారు. ఆర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు సమస్యలను పరిష్కరించాలని, రిపీటెడ్ దరఖాస్తులు మళ్లీ రాకూడదని స్పష్టం చేశారు. రిపీటెడ్ అర్జీల రిజిస్టర్లు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ప్రజావాణికి మొత్తం 47 ఆర్జీలు రాగా, అందులో 17 రెవిన్యూ శాఖకు సంబంధించినవని, 30 ఇతర శాఖలకు సంబంధించిన ఆర్జీలని తెలిపారు. సంబంధిత అధికారులు ఆయా ఆర్జీల పరిష్కారం పై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ కొండపాక: 'ప్రజావాణి కార్యక్రమం పై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. ఎంతో నమ్మకంతో జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలను విన్నవించుకోని పరిష్కారానికి ప్రజావాణి కి వస్తారు. అంతే నమ్మకంగా అర్జిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించినచో వారికి న్యాయం చేసిన వాళ్లం అవుతాం' అని అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అధికారులకు సూచించారు. ప్రజావాణి లో భూ సంబందిత, రెండు పడక గదుల ఇళ్ల, ఆసరా పింఛన్లు ఇతర మొత్తం కలపి 37 దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమం లో డిఆర్‌ఓ లక్ష్మి కిరణ్, కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ కొండపాక : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన కొందరు తమ దరఖాస్తులను నేరుగా జిల్లా కలెక్టర్కు అందజేయాలనే ఉద్దేశంతో కార్యాలయానికి వచ్చారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లేకపోవడంతో బాధితులు బయట వేచి ఉన్నారు. ప్రజావాణి జరుగుతున్న సమయంలో అడిషనల్ కలెక్టర్ తన ఛాంబర్ లో ఉండి బయటకు వెళుతున్న క్రమంలో అది గమనించిన బాధితులు అడిషనల్ కలెక్టర్ ముజమెల్ ఖాన్‌కు దరఖాస్తు అందజేశారు. దరఖాస్తు స్వీకరించిన అడిషనల్ కలెక్టర్ దరఖాస్తును సంబంధిత అధికారులకు అందజేయాలని వారికి సూచించారు.

పారితోషికం రూ.18 వేలకు పెంచాలి

సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్





నవతెలంగాణ దుబ్బాక రూరల్

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఆశాల పారితోషికం రూ.18 వేలకు పెంచాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఆశావర్కర్లకు ఎగ్జామ్ నిర్వహించి.. ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ ఇస్తామని, మిగతావారిని తొలగిస్తామనడం భావ్యం కాదన్నారు. వెంటనే ఎగ్జామ్ రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మండలంలోని రామక్కపేట పీహెచ్సీలో ఆశావర్కర్లతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి జి. భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణలో ఆశా వర్కర్లు గత 32 సంవత్సరాల నుండి పని చేస్తూ... ఇప్పటి వరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్‌లలో శిక్షణ పొందారన్నారు. ఏళ్ల తరబడి సినియార్టీ ఉన్న ఆశా వర్కర్లకు కొత్తగా ఎగ్జామ్ నిర్వహిస్తామని నిర్ణయం తీసుకోవడం తగదన్నారు. ఈ ఎగ్జామ్ లో ఉత్తీర్ణత సాధిస్తే ఆశా వర్కర్స్ సర్టిఫికెట్ ఇస్తామని, ఫెయిల్ అయితే ఆశాలను విధుల నుండి తొలగిస్తామని ప్రభుత్వం చెప్పడం అన్యాయమన్నారు. ఇది ఆశాలను కించపరచడంతో పాటు ఆశాల సినియార్టీని తగ్గించి, ఉద్యోగ భద్రత లేకుండా చేయడం తప్ప మరొకటి కాదన్నారు. వెంటనే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయించడం, ఆన్లైన్ పని చేయడం, బిపి, షుగర్స్, థైరాయిడ్ తదితర అన్నిరకాల జబ్బులను గుర్తిస్తూ... ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నా... కనీస వేతనాలు అమలు చేయకుండా ఆశాలను ఈ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. డబ్ల్యుహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డును ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిరోజు ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు సబ్ సెంటర్స్, బస్తీ దవాఖానాల్లో పని చేస్తున్న ఆశాలకు కేవలం రూ.9,750 పారితోషికం చెల్లించడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో ఆషా వర్కర్స్ శ్యామల,సుజాత, దేవలక్ష్మి, వసంత, సుమలత, కనకవ్వ, జయమ్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ- కొల్చారం : ఆశా వర్కర్లకు ప్రభుత్వం నిర్వహించే పరీక్షలను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కె. నర్సమ్మ అన్నారు. సోమవారం మండల కేంద్రం కొల్చారం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ అధికారి రమేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. ఎన్నో ఏళ్లగా పనిచేస్తున్న ఆశ వర్కర్లకు గౌరవ వేతనం రూ. 18వేలు నిర్ణయించి అమలు చేయాలని కోరారు. అదేవిధంగా ఆసుపత్రిలో డెలివరీలు, మాతా శిశు మరణాలు తగ్గించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వారితో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుదని పారితోషకం పేరుతో శ్రమదోపిడి చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా, పీహెచ్ సి ఆసుపత్రులలో ఆశాలకు రెస్ట్ రూములు సైతం కేటాయించకపోవడం అన్యాయం అన్నారు. ఆశావర్కర్లు నిర్వహించే 32 రకాల రిపోర్టులకు రిజిస్టర్లు వెంటనే ప్రింట్ చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అర్హులైన వారికి ప్రసూతి సెలవులు ఇవ్వాలని, 29న జిల్లా వైద్య అధికారి కార్యాలయం ముందు నిర్వహించే ధర్నా లో జిల్లాలోని ఆశావర్కర్లు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

చైతన్య, రావ్స్ స్కూల్‌ను సీజ్ చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

అధిక ఫీజులు వసూలు చేస్తున్న చైతన్య, రావ్స్ స్కూల్‌లను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జహీరాబాద్ ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని జహీరాబాద్ సదాశివపేటలో చైతన్యస్కూల్‌కు పదో తరగతి వరకు పరిమిషన్ లేదన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇష్టారీతిన ప్రచారం చేసుకుంటూ విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్లు తీసుకుంటున్నారని తెలిపారు. రావుస్ స్కూల్ పేరు మార్చి ఏన్నో వాయిస్ పేరు మీద ప్రచార ఆర్భాటాలు చేస్తూ సీబీఎస్ పేరుతో అడ్మిషన్ పేరుతో రూ.5 వేల ట్యూషన్ ఫీజు, ఒక విద్యార్థికి రూ.30 వేల నుంచి రూ.90 వేల వరకు ఫీజు దండుకుంటున్నారని ఆరోపించారు. బుక్స్, స్కూల్ యూనిఫామ్, బ్యాగ్స్ పేరుతో బిజినెస్ చేస్తూ ఉన్న ధర కంటే నాలుగు రెట్లకు మించి వసూలు చేస్తున్నారని తెలిపారు. రావు స్కూల్ యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని సీజ్ చేయాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, లేకుంటే డీఈవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు దుర్గ ప్రసాద్,హరీష్, ధనరాజ్,రాహుల్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-చేర్యాల


ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చేర్యాల మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాల మండలం చుంచనకోట గ్రామ శివారులో కూలీలు పనిచేస్తున్న ప్రదేశాన్ని సోమవారం గొర్రె శ్రీనివాస్ సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రోజురోజుకు ఈ పథకానికి నిధులను తగ్గిస్తూ కూలీలపై అనేక రకాల భారాలు మోపుతూ కొత్త కొత్త నిబంధనలతో కూలీలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. వెంటనే కూలీల సమస్యలు పరిష్కరించే దిశగా రోజు కూలీ రూ. 600 కు పెంచాలని, ఫోటో అప్లోడ్ మానుకోవాలని, వేసవి అలవెన్సులు, సకాలంలో కూలి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి రెండు వందల పని దినాలు కల్పించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం కూలీలంతా సంఘటితమై పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పండుగ యాదగిరి, కర్రె బాలరాజు, గుడ్ల నరసయ్య, వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీయూఆర్ఎస్, ఎస్ఎస్ ఉద్యోగులకు బేసిక్‌పే ఇవ్వాలి



నవ తెలంగాణ కొండపాక

కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, సమగ్ర శిక్ష పరిధిలోని ఉద్యోగుల సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని టీఎస్ యుటీఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు టీఎస్ యుటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఏవో రెహమాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్ యుటీఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు షేక్ వలి హమ్మద్ మాట్లాడుతూ కేజీబీవీల్లో స్పెషల్ ఆఫీసర్ నుండి వర్కర్ వరకు అందరూ మహిళా ఉద్యోగులే కష్టపడి పని చేసి అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. అయినా ప్రభుత్వం నుండి వారికి తగిన గుర్తింపు లభించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. టీఎస్‌యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టీ.యాదగిరిలి మాట్లాడుతూ పీఆర్సీ సిఫారసు చేసిన విధంగా కేజీబీవీ, యూఆర్ఎస్ కాంట్రాక్టు ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు, సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోతే జూన్ 8వ తేదీన రాష్ట్రస్థాయిలో మహాధర్నాను నిర్వహిస్తామని హెచ్చరించారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చిర్రా యాదగిరి, జిల్లా కోశాధికారి ఎం కృష్ణ, కార్యదర్శులు జి. వెంకట కిరణ్, కె. ప్రశాంత్ కుమార్ ,ఎం. రవీందర్ ,కె. కనక రాజు, టీ. శివలింగం,జిల్లా కమిటీ సభ్యులు సిఎచ్. హేమలత, అర్చియ, సావిత్రి, పద్మ, లత, నర్సింలు, నిరంజన్, శ్రీకాంత్, రాజనర్సింలు, ప్రకాష్, రమేష్ పాల్గొన్నారు.



శ్యామ్‌నాథ్ పంతులు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-జోగిపేట

ఆందోల్ గ్రామంలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయ ంలో ప్రధాన పూజారి శ్యామ్‌నాథ్ పంతులు సతీమణి చిదిరే భవాని సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెంది ంది. ఈ విషయం తెలుసుకున్న అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యు లను పరామర్శించారు. మృతదేహం వద్ద నివాళి అర్పించారు. శ్యామ్‌నాథ్ పంతులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆయ న వెంట రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గంగా జోగినాథ్, మాజీ ఎంపీపీ రామగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్, అనిల్ కుమార్, షకీల్, సుధాకర్, తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌కు శ్రీ లతాదేవి వార్షిక మహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని ముచర్ల గ్రామానికి చెందిన పలువురు నాయకులు, గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ వాకిటి సునీత లక్ష్మారెడ్డిలను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముచ్చర్ల గ్రామం లో ఈనెల 25న నిర్వహించే శ్రీశ్రీ లతదేవి (నల్ల పోచమ్మ) వార్షిక మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందిస్తూ.. గ్రామస్తుల ఆహ్వానం మేరకు జాతర మహోత్సవాలకు తప్పకుండా హాజరై.. అమ్మవారి ఆశీస్సుల తీసుకుంటామన్నారు. ఆహ్వానించిన వారిలో మీనంపల్లి సదానందం, తాల్క సుధాకర్,చీమల యాదయ్య, చాకలి మహేందర్, తుడుం నరసింహులు, వడ్డే హనుమంతు, తాల్క వెంకటేష్, మిద్దె మల్లేష్, మీనంపల్లి రాజు,తాల్క చిన్న సాయిలు,వడ్డే మల్లేష్, ప్రభాకర్, దుర్గయ్య అశోక్, రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





కేతకిని సందర్శించిన దరియపుర్ జడ్జి

నవతెలంగాణ-ఝరాసంగం

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతికి సంగమేశ్వర దేవాలయాన్ని సోమవారం మహారాష్ట్ర అమరావతి జిల్లా దరియపుర్ కోర్టు జడ్జి ఓం శంకర్ పాటిల్ సందర్శించి.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అధికారులు పూర్ణకుంబంతో ఆయనకు స్వాగతం పలికారు. గర్భగుడిలోని పార్వతీ సమేతకి సంగమేశ్వర స్వామి వారికి అభిషేకం నిర్వహించి మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందించారు. ఆయన వెంట ఆలయ సిబ్బంది అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీకి పెండ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన సీడీసీ చైర్మెన్

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ఎంపీ బీ.బీ పాటిల్, అరుణ పాటిల్ దంపతులకు సోమవారం స్థానిక సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్ పెండ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సీనియర్ నాయకులు గోవర్దన్ రెడ్డి హైదరాబాదులోని ఎంపీ నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు.



రూ.5.22 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలానికి సంబంధించి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.5.22 లక్షల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మీ కాంత్ రెడ్డికి అందజేశారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో చెక్కులను ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలంలో ఆయా గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నాగిరెడ్డి, దుర్గయ్య, నాయకులు మాణిక్ రెడ్డి, వీరేశం, పద్మనాభ రెడ్డి, వెంకట్ రెడ్డి, చాపల వెంకటేశం తదీతరులు పాల్గొన్నారు.



జాబ్ మేళాకు 50 మంది విద్యార్థులు హాజరు

- 17 మంది ఎంపిక

నవతెలంగాణ-జోగిపేట

స్థానిక నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మ్యాజిక్ బస్ అనే సంస్థ ఆధ్వర్యంలో సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.అడవి రాజు అధ్యక్షతన నిర్వహించిన జాబ్‌మేళాకు విశేషమైన స్పందన వచ్చింది. పరిసర ప్రాంతాల్లో ఉన్న 50 మంది విద్యార్థులు ఈ మేళాలో పాల్గొన్నారు. మ్యాజిక్ బస్ కో-ఆర్డినేటర్ ఎండి.హసీం విద్యార్థులకు ముఖాముఖిని నిర్వహించారు. ఎస్బిఐ క్రెడిట్ కార్డ్స్ సంస్థకి 11 మంది విద్యార్థులు, ముత్తూట్ ఫైనాన్స్ సంస్థకు 4 గురు విద్యార్థులు, అరబిందో సంస్థకి ఇద్దరు ముఖాముఖిలో ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి అడవి రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివినటువంటి విద్యార్థులకు ఈ జాబ్ మేళాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, భవిష్యత్తులో ఇతర కంపెనీల ఆధ్వర్యంలో జాబ్ మేళాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఆర్. లలిత, టీఎస్ కేసి కోఆర్డినేటర్ ఏ. అనసూయ, అకాడమిక్ కోఆర్డినేటర్ ఏ. గోపాల్, టీఎస్‌కేసి మెంటర్ బి. దేవి పాల్గొన్నారు.

తడిసిన మొత్తం ధాన్యాన్ని వెంటనే కొనాలి

- రైతులకు గోనే సంచులు ఉచితంగా ఇవ్వాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యాదవ రెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి



అకాల వర్షాలతో తడిసిన మొత్తం ధాన్యాన్ని వెంటనే కొనాలని, రైతులకు గోనే సంచులు ఉచితంగా ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యాదవ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెల రోజులు కావస్తున్నా.. రైతుల వద్ద నుండి వడ్లను కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సంబంధిత అధికారుల నిర్లక్ష్య వైఖరి కనబడుతున్నదన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చాక పది నుంచి 20 రోజులు కేంద్రాల్లోనే వడ్లు ఆరబెట్టడంతో రాత్రి పడ్డ అకాల వర్షానికి పూర్తిగా తడిచాయన్నారు. ముఖ్యంగా భానూరులో తడిచిన వడ్లను పూర్తిగా ప్రభుత్వం కొనాలని డిమాండ్ చేశారు. తేమ, తరుగు పేరుతో కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని.. అలా జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. వెంటనే జిల్లా పరిపాలన యంత్రాంగం జోక్యం చేసుకొని ప్రతి గింజను కొనాలని ఆయన డిమాండ్ చేశారు. లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అంత్యక్రియలకు సాయం



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని సోలక్పల్లి గ్రామానికి చెందిన తలారి పోచయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఎంఆర్ అధినేత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ సోమవారం మృతుని అంత్యక్రియల కోసం రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఆర్ కోఆర్డినేటర్ శ్రీ వీర్నాల సత్యనారాయణ, రాళ్లకత్వ ఎస్ఎంఆర్ నాయకులు, ఉపసర్పంచ్ గణేష్, రొయ్యపల్లి గోపాల్, సోలాక్పల్లి నాయకులు నూతుల కంటి శ్రీనివాస్, పెంటేష్ గౌడ్,దాది రమేష్, యువసేన ప్రతినిధులు పాల్గొన్నారు

మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి

- దళితుల ఆత్మ గౌరవానికి ప్రతీక భాగ్యరెడ్డి వర్మ
- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి



మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భాగ్యరెడ్డి వర్మ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యరెడ్డి వర్మ చిత్రప టానికి అదనపు కలెక్టర్, వివిధ కుల సంఘాల ప్రతిని ధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించా రు. అనంతరం వీరారెడ్డి మాట్లాడుతూ.. భాగ్యరెడ్డి వర్మ జన్మదినం అధికారికంగా జరుపుతున్నామన్నారు. తెలం గాణ వచ్చిన తర్వాత ప్రభుత్వం మహనీయులకు అత్యంత గౌరవ ప్రాధాన్య తలనిచ్చి వారి జయంతి, వర్ధంతిలను అధికారికంగా జరుపుకుంటూ స్మరించుకుం టున్నామ న్నారు. ఆ కాలంలోనే భాగ్యరెడ్డి వర్మ కుల వివక్షకు వ్యతిరే కంగా పోరాటం చేశారన్నారు. వారి ప్రభావం ఒక్క తెలం గాణ రాష్ట్రం మీదే కాకుండా, భారతదేశం మొత్తానికి ఉంద న్నారు. అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి హితోదికంగా కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. వివిధ సంఘాలు ఏర్పాటు చేసి, కళాజాతల ద్వారా విద్య యొక్క ప్రాశిష్యాన్ని తెలియజేశారన్నారు. దళితులు, అనగారిన వర్గాల ప్రజానీకాన్ని చైతన్య పరిచి సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా కృషి చేశారన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఎల్లయ్య , జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి జగదీష్, జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికా రులు, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.మాణిక్యం, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ దుర్గాప్రసాద్, ఇమ్మయ్య, రిటైర్డ్ ప్రిన్సిపాల్ అనంతయ్య, అంబేద్కర్ స్టడీ సర్కిల్ అధ్యక్షులు అడ్వకేట్ రామారావు వివిధ దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ హిత జీవనశైలిపై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, పర్యావరణహిత జీవనంతో ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలం గాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ హిత జీవనశైలి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ పర్యావ రణహిత జీవనశైలిని అలవర్చుకునేలా గ్రామ స్థాయి నుంచి ఆయా అధికారులు విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహించాల న్నారు. పర్యావరణహితానికి సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, వాటి స్థానంలో బట్ట బ్యాగులు వినియోగించాలన్నారు. నీటిని సంరక్షించే వ్యవసాయ పద్ధతులు పాటిం చాలని, వర్షపు నీరు ఆదా చేయాలని, నీటిని వృధా చేయకూడదన్నారు. విద్యుత్ పొదుపునకు సిఎల్ఎఫ్, ఎల్ఈడి బల్బులు వినియోగించాలని, పారిశుధ్య నిర్వహణ, తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛ వాయువుల కోసం ఎక్కువ చెట్లు నాటాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో పర్యావ రణాన్ని పరిరక్షించవచ్చు అన్నారు. పర్యావరణ హిత జీవనశైలి గురించి గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రజలను చైతన్య పర్చాలన్నారు. గ్రామపంచాయతీ స్థాయిలో ర్యాలీలు, చిన్న చిన్న సమావేశాలు నిర్వహించాలని, అదేవిధంగా అంగన్వాడిలో, స్వయం సహాయక సంఘాల మహిళలతో ఆయా అంశాలపై సమావేశాలు నిర్వహించి ప్రజలందరికీ చేరేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి కుటుంబం, గ్రామం శుభ్రంగా ఉన్న ప్పుడే ఎలాంటి అనారోగ్యాలు రాకుండా ఉంటాయన్నారు. అనం తరం పర్యావరణ హిత జీవన శైలి అలవర్చుకొని పర్యావరణాన్ని కాపాడుతామని అధికారులు, ఉద్యోగులు, ప్రజావాణికి వచ్చిన ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. బట్టతో కుట్టిన చేతి సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిబి ఈ ఈ గీత, డిపిఒ సురేష్ మోహన్, జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, మునిసిపల్ కమీషనర్, ప్రజలు పాల్గొన్నారు.

అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శప్రాయం

అంబేద్కర్ జీవిత చరిత్రపై సంఘం శరణం గచ్ఛామి నాటక ప్రదర్శన కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-సంగారెడ్డి



మండలంలోని కులబ్‌గుర్ గ్రామ పరిధిలోగల జిఆర్‌కే గార్డెన్‌లో ఈనెల 25న 6 గంటలకు జరిగే సంఘం శరణం గచ్ఛామి అంబేద్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శనకు సబం ధించిన కరపత్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని కొనియా డారు. ఆయన జీవిత చరిత్రపై నాటక ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర అందరికీ ఆదర్శప్రాయం, ఆచరణీయమన్నారు. ఆయన జీవితంలో కుల వివక్ష అంటరానితనం ఎదుర్కొని.. పీడిత వర్గాలను చైతన్యవంతం చేస్తూ అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. భారతదేశానికి రాజ్యాంగాన్ని అందిం చిన మహా నేత అని కొనియాడారు. ఆయన జీవిత ఘట్టాలను ఈ తరం వారు తెలుసుకోవడం ఎంతైనా ఉపయోగక రమన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవడానికి ఈ నాటిక ఎంతగానో ఉపయోగపడుతుందని.. కుటుంబ సమేతంగా హాజరై విజ్ఞప్తి చేశారు. అలాగే దళిత ప్రజా సంఘాల ఆధ్వ ర్యంలో సంగారెడ్డిలోని అంబేద్కర్ భవన్‌లో కరపత్రాన్ని ఆవి ష్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయ కులు జయరాజు,అశోక్, నాగన్న, అడ్వకేట్ రామారావు, ఎస్సీ ఎస్టీ మానేటింగ్ కమిటీ సభ్యులు దుర్గాప్రసాద్, మల్లన్న, లక్ష్మి, మన్నే గోపాల్, దుర్గేష్, భూషణం, ఆశన్న గౌడ్, కృష్ణ, పవన్, శివ, దాసు, భాను తేజ రాజయ్య పాల్గొన్నారు.

కేజీబీవీ, యూఆర్ఎస్ టీచర్లు, ఇతర సిబ్బందికి బేసిక్ పే ఇవ్వాలి

- సమాన పనికి సమాన వేతనం వర్తింపజేయాలి
- టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్
- సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా..



నవతెలంగాణ-సంగారెడ్డి

కేజీబీవీ, యుఆర్ఎస్‌లలో పనిచేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం వర్తింపజేయాలని, అన్ని రకాల సెలవులు మం జూరు చేయాలని, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, టర్మినేషన్ విధాన ం తొలగించాలని, యానివల్ గ్రేట్ ఇంక్రిమెంట్ ఇవ్వాలి తదితర డిమాండ్స్‌తో సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి టీఎస్ యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె.అశోక్, ప్రధాన కార్యదర్శి బి. సాయిలు మాట్లాడుతూ.. కేజీబీవీ, యుఆర్ఎ స్‌లలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు మంచి ఫలి తాలు సాధిస్తున్నా, నైట్ డ్యూటీలు చేస్తున్నా రాష్ట్ర ప్రభు త్వానికి కనీస కనికరం లేకుండా పోయిందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఉన్నా.. ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. వారికి వెంటనే ఎస్ఓకి ప్రిన్సిపల్ వేతనం, పీజీ సిఆర్టికి లెక్చరర్ వేతనం, సిఆర్‌టికి స్కూల్ అసిస్టెంట్ వేతనం ఇతర సిబ్బందికి క్యాడర్‌కు అనుగుణమైన వేతనం వర్తింపజేయాలన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులకు ఇస్తున్న అన్ని రకాల సెలవులు వారికి కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు- జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్ కార్డ్స్ వర్తింపజేయాలని, సంవత్స రమంతా పనిచేసిన మళ్లీ టెర్మినేషన్ చేసి సర్వీస్ గ్యాప్ చేయడం సరికాదన్నారు. సర్వీసు కంటిన్యూ చేయాలని, టెర్మినేషన్ సిస్టం తొలగించాలన్నారు. సంవత్సరానికొక అన్యువల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని టీఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సమస్యల పరిష్కారం వెంటనే చేయాలని లేకపోతే జూన్ 1, 2 తేదీల్లో ప్రజాప్రతినిధుల ద్వారా నివేదనలు పంపుతామని, అప్పటికీ స్పంది ంచక పోతే హైదరాబాదులో మహాధర్నా నిర్వహిస్తామని హెచ్చ రించారు. ధర్నా అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ని కలిసి మెమొరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కాశీనాథ్ జాదవ్, జిల్లా కార్యదర్శి బి.సాయితేజ, బి.అరుణశ్రీ, నాయకులు విజయా నంద్, కిష్టయ్య, కేజీబీవీ పాఠశాలల జిల్లా కన్వీనర్ రాజేశ్వరి ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో ఇస్నాపూర్‌లో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-పటాన్‌చెరు



ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గ్రామీణ రహదా రుల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు కేటా యించడం తోపాటు, గ్రామాల మధ్య అంతర్గత రహదారుల నిర్మాణాలు చేపడుతున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజ న్యంతో కోటి 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే నిధుల తో పాటు వివిధ పరిశ్రమలు, నిర్మాణరంగ సంస్థల సిఎస్‌ఆర్ నిధులతో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతు న్నామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సీసీరోడ్లు నిర్మించడంతోపాటు, మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పం చ్ బాలమణి శ్రీశైలం, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ఎంపీటీసీ శ్రీశైలం, ఉపసర్పంచ్ శోభ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, మాణి క్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, బందరాజు, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు 'డబుల్' ఇండ్లు కేటాయించాలి



నవతెలంగాణ-సదాశివపేట

అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు వెంటనే డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించి.. వారిని ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలోద్దీన్ డిమాండ్ చేశారు. సదాశివపేటలో తెలంగాణ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగంలో పనిచేసిన కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సదాశివపేట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅ తిథిగా జలాలోద్దీన్ హాజరై మాట్లాడుతూ.. భవనాలు కట్టి నిర్మిస్తున్న కార్మికులకే ప్రభుత్వం ఇండ్లను కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చి.. కనీసం 10 శాతం కూడా కేటాయించలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ స్థానిక నాయకులకు, కౌన్సిలర్లకు, ఇండ్లు, భూము లున్న వారికే జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయి ంచి.. పేదలను నిండా ముంచారన్నారు. నిర్మాణరంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం తక్షణమే ఇళ్లస్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భూ పోరాటాలకు సిద్ధమ వుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు తాజుద్దీన్ రుబీనా బేగం అంజయ్య, సక్కుబాయి, కిష్టయ్య, చంద్రకళ ,పద్మ, వినోద, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ వాడకంపై అవగాహనా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా పోలీస్, హెూప్ న్యూరో మల్టీ స్పెషా లిటీ హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించనున్న వాహన దారులకు హెల్మెట్ వాడకంపై అవగాహనా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్పీ యం. రమణ కుమార్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు సోమవారం ఆయన చేతుల మీదుగా వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ మాట్లా డుతూ.. ఈనెల 25న ఉదయం 7 గంటలకు జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుంచి బైక్ ర్యాలీతో ప్రారంభమై 9 గంటలకు దొడ్డి కొమరయ్య విగ్రహం వద్ద జరిగే బహిరంగ సభతో ఈ కార్యక్రమం ముగుస్తుందన్నారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరిగే అనార్థాలు, రోడ్డు ప్రమాదాల వలన సంభవించే అసహజ మరణాలను, శాశ్వత అంగవైకల్యం యొక్క సంభా వ్యత హెల్మెట్ వాడటం వలన 30 శాతానికి తగ్గించవచ్చు అని అన్నారు. కాబట్టి హెల్మెట్ వాడకంపై అవగాహన పెంచడానికి, హెల్మెట్ రైడ్ పేరుతో ఈ ఈవెంట్ నిర్వహిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో 200 మంది బైకర్లు హెల్మె ట్‌లతో జిల్లా పోలీస్ గ్రౌండ్స్ నుండి దొడ్డి కొమురయ్య విగ్ర హం వరకు 3 కిలోమీటర్ల రైడ్‌లో పాల్గొంటారన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ఉచిత హెల్మెట్‌లను అందిస్తారన్నారు. సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ బి. రవీంద్రారెడ్డి మాట్లాడు తూ.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పోలీసు సూప రింటెండెంట్ రమణకుమార్, ఇతర ప్రముఖులు హాజరవు తారన్నారు. ఈ సమావేశానికి హెూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ మూర్తి నేతృత్వం వహిస్తారు. వాహన దారులకు హెల్మెట్ వాడకంపై నిర్వహించే ఈ అవగాహన కార్యక మం లో సంగారెడ్డి జిల్లా యువత అధిక సంఖ్యలో పాల్గొని కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో హెూప్‌న్యూరో హాస్పిటల్స్ సీఈవో శంకర్ పాల్గొన్నారు.

హార్టెక్స్ పరిశ్రమ కార్మికులకు అండగా ఉంటాం

- యాజమాన్యం మొండివైఖరిని విడనాడాలి
- చట్ట వ్యతిరేక లాకౌట్‌ను తక్షణమే ఎత్తివేయాలి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



కార్మికుల పట్ల మొండి వైఖరిని అనుసరిస్తూ, కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా లాకౌట్‌ను ప్రకటించిన హార్టెక్స్ రబ్బర్స్ లిమిటెడ్ యాజమాన్యం కార్మిక వ్యతిరేక వైఖరిని విడనాడాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. ఐడిఏబొల్లారం పారిశ్రామిక వాడలో గల హార్టెక్స్ రబ్బర్స్ పరిశ్రమ యాజమాన్యం ఇటీవల అప్రకటిత లాకౌట్ విధించింది. దీనిని నిరసిస్తూ పరిశ్రమ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కంపెనీ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్మికులకు మద్దతుగా సోమవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ నిరసన శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల ప్రాథమిక హక్కులను సైతం యాజమాన్యం అణచివేయడం దారుణ మన్నారు. యాజమాన్య కార్మిక వ్యతిరేక వైఖరిని ప్రశ్నిం చినందుకు 12 మంది కార్మికులను సస్పెండ్ చేయడం సరికాదన్నారు. ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా.. లాకౌట్‌ను ప్రకటించి కార్మికుల కుటుంబాలను మానసికంగా వేధించడం సమంజసం కాదన్నారు. యాజమాన్యం తక్షణ మే మొండి వైఖరిని విడనాడి, కార్మికుల సమస్యలను పరిష్క రించకపోతే.. సంబంధిత కార్మిక శాఖ మంత్రితో చర్చించి కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్మికులకు సంపూర్ణ న్యాయం జరిగే వరకూ అండగా ఉం టామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, భారత రాష్ట్ర ట్రేడ్ యూని యన్ సీనియర్ నాయకులు, పరిశ్రమ కార్మిక సంఘం అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

రంగ్రేజ్ కులస్తుల అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-రామచంద్రాపురం


పటాన్చెరు నియోజకవర్గంలోని రంగ్రేజ్ కులస్తుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆది వారం సాయంత్రం రామ చంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డినగర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన భవసార్ క్షత్రియ సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తుల్జా భవాని గొండాల్ పూజా కార్యక్రమంలో ఎమ్మె ల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. రంగ్రేజ్ కులస్తుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.50 లక్షలు, అర ఎకరం స్థలం కేటాయించారని గుర్తు చేశారు. త్వరలోనే కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాల అమలు లోనూ రంగ్రేజ్ కులస్తులకు తగు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ రెడ్డి, పుష్ప నగేష్, మంజుల రఘునాథరెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, సమాజం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉమేష్ జైతనే, నియోజకవర్గ అధ్యక్షుడు విశ్వనాథ, జనరల్ సెక్రెటరీ దీపక్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రణాళికతో పల్లెల అభివృద్ధి

నవతెలంగాణ-మునిపల్లి



సీఎం కేసీఆర్ ప్రత్యేక ప్రణాళికతో పల్లెలను అభివృద్ధి చేస్తున్నారని.. కోట్ల నిధులు కేటాయించి పల్లెలను పట్టణా లుగా తీర్చిదిద్దుతున్నారని ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. మండలంలోని కంకోల్ గ్రామంలో గల అభిషేక్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఆత్మీయ సమ్మేళాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నా న్నారు. స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు లింగంపల్లి గ్రామ శివారులో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను నిర్మిస్తుంటే.. అడ్డుకునేందుకు మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా కోర్టుకు వెళ్లి స్టే తీసుకవచ్చా రనా న్రు. అయినా రైతులు తమ భూములను ఇచ్చేందుకు వచ్చా రని, వారి నష్టపరిహారంగా ఎకరాకు రూ. 15లక్షలు అందిం చామన్నారు. అదే విధంగా గత కాంగ్రెస్ హయాంలో పుల్క ల్ మండలం సుల్తాన్ జేఎన్టియు ఇంజనీరింగ్, వట్పల్లి మార్కెట్ యార్డులో భూములు కోల్పోయిన రైతులకు నష్టప రిహారం చెల్లించకుండా కమీషన్‌ల కోసం దామోదర్ కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. అందుబాటులో ఉండకుండా ఎక్కడో హైదరాబాద్‌లో ఉంటూ ఎలక్షన్లు ఇస్తేనే ఇక్కడి ప్రజ లు గుర్తుకు వస్తారని మాజీ మంత్రులైన బాబుమోహన్, దా మోదర్లనుద్దేశించి మాట్లాడారు. తనను నమ్మి ఓటేసిన ప్రజ లను, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవల ందిస్తానన్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎవరూ అధైర్య పడొద్దని కార్యకర్తలకు ధైర్యాన్ని నింపారు. అంతకుముందు కంకోల్ చౌరస్తా నుంచి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీగా బయల్దేరి నాయకులతో కలిసి డ్యాన్స్ చేశారు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ మండల నూతన అధ్యక్షుడిగా మాజీ పీఏసీఎస్ చైర్మన్ విజయ్ కుమార్‌ను నియమించారు. అనంతరం ఆయన్ను అభినందించి శుభాకా ంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు జైపాల్ రెడ్డి, బిక్షపతి, సాయికుమార్, జడ్పీటీసీ మీనా క్షి, ఎంపీపీ శైలజ, వైస్ ఎంపీపీ ఖమ్రోద్దీన్, బీఆర్ఎస్ మండ ల అధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి శశికు మార్, సర్పంచులు రమేష్, విశ్వనాథం, విజయ్ భాస్కర్, శ్రీనివాస్, అనిత, వీరన్న పాటిల్, శంకర్, ఎంపీటీసీలు లక్ష్మి, శివకుమార్, రాజశేఖర్, యువత మండల అధ్యక్షుడు ఆనంద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డీఆర్‌డీఓ



నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని చిప్పల్‌తుర్తి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో, రెడ్డిపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సోమవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని గ్రామాలలో ఉన్న డీసీఎంల ద్వారా ట్రాక్టర్ల ద్వారా రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం తూకం వేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి రైతులకు వెంటనే డబ్బులు పడేలా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మార్టిన్ లూథర్, ఐకెపి ఎపిఎం గౌరీ శంకర్, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఉన్నారు.

రైస్ మిల్లులు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తీసుకోవాలి



నవతెలంగాణ వెల్దుర్తి

కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే దాన్యం రైస్ మిల్లులు ఎప్పటికప్పుడు తీసుకోవాలని డిఎస్ఓ శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న రైస్ మిల్లులను సందర్శించి పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు పంపించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తీసుకొని ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు. మీకు అన్ని రకాలుగా సహకరిస్తామని మిల్లుల యజమానులకు హామీనిచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ అనిత రెడ్డి మాట్లాడుతూ వెల్దుర్తి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఉమ్మడి మండలాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ఇంకా 40 కిలోల సామర్థ్యం గల రెండు లక్షల ధాన్యం బస్తాలు నిల్వ చేయడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ రమేష్ చందర్ రైస్ మిల్ యజమానులు భైరవదాస్ శ్రీనివాస్ సింగ్ కిష్టయ్య తహసీల్దార్ నాగవర్ధన్ ఆర్ఐ భరత్ రెడ్డిలు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని 24న జెడ్పీటీసీ పాదయాత్ర



నవతెలంగాణ-నిజాంపేట : రామాయంపేటను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని నిజాంపేట మండల జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నది ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడం కోసమేనన్నారు. జిల్లాలను, రెవెన్యూ డివిజన్లను, మండలాలను ఏర్పాటు చేయడం జరిగిందని రామాయంపేట పూర్వం నియోజకవర్గంగా ఉండేది పాలకుల నిర్వాకం వలన నియోజకవర్గం కూడా ఎత్తివేయడం జరిగిందన్నారు. రామాయంపేట నుంచి ప్రభుత్వ కార్యాలయాలు కూడా తీసివేయడంతో ఇక్కడ ఉన్న శంకరంపేట, చేగుంట, నార్సింగి, నిజాంపేట నాలుగు మండలాల ప్రజలకు ఎంతో ఇబ్బందిగా మారిందన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం రామాయంపేట ప్రజలు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని దాదాపు 180 రోజులు రిలే నిరాహార దీక్షలు కూడా చేయడంతో మంత్రి హరీష్ రావు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేపిస్తామని హామీ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతము రిలే నిరాహార దీక్షలు చేపట్టి దాదాపు 60 రోజులు గడుస్తున్నా ఎలాంటి ప్రకటన రాలేదన్నారు. నిజాంపేట నుంచి రామాయంపేట వరకు మే 24న పాదయాత్ర చేయడం జరుగుతుందన్నారు. నాలుగు మండలాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వంటావార్పు కార్యక్రమం విజయవంతం చేయాలని వర్తక ,వ్యాపార వాణిజ్య, కార్మిక ,కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం



నవతెలంగాణ-చేగుంట

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని చేగుంట మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు టప్ప భానుచందర్ అన్నారు. చేగుంటలో సోమవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ అన్ని చోట్ల పోటీ చేస్తుందన్నారు. యువతకి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌పై విశ్వాసం కోల్పోయారని పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సంతోష్, సాయిబాబా, నవీన్, చేగుంట బూత్ అధ్యక్షుడు వెంకటేష్, కార్యకర్తలు నవీన్, సాయి,విజయ్ ఎల్లేష్, శ్రావణ్ పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మహిళా కమిషన్ చైర్ పర్సన్, ఎమ్మెల్యే




నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలో పంచాయతీ పరిధిలో గత రెండు రోజుల నుంచి రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం కొనసాగుతుంది. సోమవారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి పాల్గొన్నారు అంతకు ముందు ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో ఎదురేళ్లి స్వాగతించారు. అనంతరం పూజలో పాల్గొన్నారు. ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేవాలయాలు మనశ్శాంతికి నిలయాలని కొనియాడారు దేవాలయాల్లో రోజు ధూప దీప నైవేద్యం చేయాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు ఆలయ నిర్వాహకులు శాలువాలతో సన్మానించే సత్కరించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎలాంటి లోటు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మారం సర్పంచ్ శంకర్ రెడ్డితో పాటు కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు

విఓఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

కలెక్టర్ కార్యాలయానికి తరలివెళ్లిన విఓఏలు



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

పెద్ద శంకరంపేట మండల వీఓఏలు సీఐటీయూ ఆధ్వర్యంలో మెదక్ కలెక్టర్ కార్యాలయ ముట్టడికి వీఓఏలు సోమవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ వివోఏల న్యాయబద్ధమైన తొమ్మిది డిమాండ్లను ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించాలన్నారు. గత 20 సంవత్సరాలుగా గ్రామాలలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాలు విజయవంతానికి వారు కృషి చేస్తున్నారన్నారు. వివోఏలను సెల్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. గత 34 రోజులుగా నిలవధిక సమ్మె నిర్వహిస్తూ ఉంటే వీఓఏల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడి సమస్యలు పరిష్కరించాలన్నారు. నెలకు రూ.3900 ల చాలీచాలని వేతనంతో ఎలా జీవనం కొనసాగిస్తారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు రాజేశ్వరి విఒఎలు రమా, స్వరూప, పుష్ప, విజయలక్ష్మి, శంకర్, నగేష్ తదితరులు తరలివెళ్లారు.

నాణ్యమైన విత్తనాలను అందజేయాలి

కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ టీం ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-వెల్దుర్తి

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయాలని కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ టీం అధికారులు సూచించారు. సోమవారం మాసాయిపేట మండల పరిధిలో హకీంపేట ఫర్టిలైజర్ షాపులో ఉన్న స్టాక్‌ను కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ టీమ్ అధికారులు ఏడిఏ పద్మజ ఏడి పృథ్వీరాజ్, మల్లారెడ్డి వ్యవసాయ అధికారి రాజశేఖర్‌లతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ మెయింటెన్ చేయాలని సూచించారు

భాగ్యరెడ్డి వర్మ 135వ జయంతి



నవతెలంగాణ-మెదక్ రూరల్

అణగారిన వర్గాలకు మెరుగైన విద్యను అందించి విద్యా విప్లవం సృష్టించిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. డాక్టర్ భాగ్యరెడ్డి వర్మ 135వ జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా ఏర్పాటు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, దళిత సంఘాల నాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బాలికల కోసం పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారన్నారు. దళితులే ఈ దేశపు మూలవాసులని, వారి అభ్యున్నతికి, సమాజ నిర్మాణానికి అవిరళ కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి అన్నారు. మహనీయుల ఆశయాలకనుగుణంగా ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్, జిల్లా వ్యవసాయనాధికారి ఆశా కుమారి, జిల్లా సహకార అధికారి కరుణ, మెప్మా పిడి ఇందిరా, పశు సంవర్ధక శాఖా సహాయ సంచాలకులు వెంకయ్య, కలెక్టరేట్ ఏ.ఓ. యూనుస్, వివిధ దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ వివోఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



నవతెలంగాణ-మెదక్ టౌన్

సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్, తదితర సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ. మహేందర్ రెడ్డి, బసవరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో మహిళల చేత గ్రూపులు, సంఘాలు ఏర్పాటు చేయడంలోను, ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని ప్రభుత్వానికి, మహిళలకు మధ్య వారధిగా ఉంటూ పని చేస్తున్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని రద్దు చేయడమేమిటని ప్రశ్నించారు. వివోఏలకు రూ. 10 లక్షల సాధారణ, ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రూ.5 లక్షలు కల్పించాలని, మహిళలకు ఇచ్చిన రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, శ్రీశైలం, స్వరూప, నర్సింలు, కవిత, అశోక్, లక్ష్మీ, రాజేశ్వరి, నర్సింలు, దీపిక , పద్మ, నాగరాజు వివిధ మండల ఐకెపి వివోఏ లు తదితరులు పాల్గొన్నారు.

మాటల్లో కాదు అభివృద్ధి చేసి చూపిస్తా

- మెదక్ నియోజకవర్గ అభివృద్ధియే తన లక్ష్యం
- మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధినేత దాక్టర్ మైనంపల్లి రోహిత్



నవతెలంగాణ-హవెలిఘనాపూర్

మెదక్ నియోజకవర్గ అభివృద్ధి ప్రజలకు మాటల్లో కాదు చేతల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని మెదక్ నియోజకవర్గ అభివృద్ధియే తన లక్ష్యం అని మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధినేత డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు. హవేలి ఘనపూర్ మండలంలో సోమవారం ఎంఎస్ఎస్ఓ అధినేత డాక్టర్ మైనంపల్లి రోహిత్ సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని స్కూల్ తండాలో తన సొంత నిధులతో తాండవాసులకు బోరు మోటర్ అందజేశారు. అనంతరం రాజుపేట గ్రామంలో బీరప్ప కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మెనంపల్లి రోహిత్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలు అందజేస్తానని తెలిపారు. స్కూల్ తాండ గ్రామపంచాయతీకి సేవాలాల్ మహారాజ్ గుడి వద్ద బోరు మోటర్‌ను ప్రారంభించారు. సేవాలాల్ మహారాజ్‌ను దర్శించుకుని కపురాయిపల్లి గ్రామంలో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పోచమ్మ రాల్ సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని దర్శించుకుని పోచమ్మరాలు గ్రామంలో పోచమ్మ గుడి స్థలాన్ని పరిశీలించి నిర్మాణానికి సహాయం అందిస్తామన్నారు. మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, మాటలతో పని లేకుండా చేతల్లో పని చేసి ప్రజల ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ ఎంపిటిసి మంగ్యా నాయక్, సర్పంచులు లక్ష్మీనారాయణ, దేవా గౌడ్, కిషన్ ఉప సర్పంచ్ రామచంద్రరావు, మాజీ సర్పంచ్ లు నాగేశ్వరరావు, మహేందర్ రెడ్డి, నాగరాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, పరశురాం గౌడ్, భరత్ రామ్, సంగమేశ్వర్, సాయిలు ,బలరాం,రాజు, సాయిరాం, తాహెర్, ఉమేష్, భారీ సంఖ్యలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-పాపన్నపేట

రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ బుధవారం మెదక్ జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నందున పాపన్నపేట మండలంలో నిర్మించిన వివిధ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో కలిసి పరిశీలించారు. ముందుగా పాపన్నపేటలో రూ.35 లక్షలతో రూర్బన్ పథకం క్రింద నిర్మించిన పశు వైద్యశాలను, కోటి 20 లక్షలతో చేపట్టనున్న సి.సి.రోడ్డు నిర్మాణ శంఖుస్థాపన పనులను పరిశీలించారు. రామతీర్థంలో నిర్మించిన 56 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, కొత్త లింగాయి పల్లిలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిగిలిపోయిన చిన్న చిన్న పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవాన్ని భవనాలను ముస్తాబు చేయాలని అధికారులకు సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మంచినీటి సింటెక్స్ ట్యాంకులను నీటితో నింపి ఉంచాలని, ఎలక్ట్రిక్ స్విచ్చెస్, కిటికీలు సరిగ్గా అమర్చాలన్నారు. చక్కటి వేదిక, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేసి సంప్రదాయ బద్దంగా బోనాలతో స్వాగతం పలికేందుకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. పశు వైద్య శాల, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద పెద్ద మొక్కలు నాటాలని ఎంపీడీఓకు సూచించారు. అనంతరం మెదక్ పట్టణంలోని ఇందిరా గాంధీ స్టేడియాన్ని పరిశీలించి సి.ఎం. కప్-2023 ముగింపు క్రీడలకు మంత్రి ముఖ్య అతిధిగా వస్తున్నందున మార్చ్ ఫాస్ట్, వంద మీటర్లు, 400 మీటర్ల పరుగు పందెం ఏర్పాటు చేయాలన్నారు. సభా కార్యక్రమం అనంతరం విజేతలకు జ్ఞాపికలు అందించుటకు చక్కటి వేదిక ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ప్రథమ చికిత్స శిబిరం ఏర్పాటు చేయాలని, క్రీడాకారులకు మంచి నీటి సౌకర్యం కల్పించాలని, కార్యక్రమం విజయవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో జిల్లా మహిళ సమాఖ్య భవన నిర్మాణ శంఖుస్థాపన ఏర్పాట్లను, మాయా గార్డెన్‌లో రెండవ విడత గొర్రెల పంపిణిపై అవగాహన సదస్సు సభా ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ వెంకట శైలేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చందు నాయక్, డిపిఓ సాయిబాబ, పంచాయత్ రాజ్ ఈఈ సత్యనారాయణ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి కృష్ణమూర్తి, జిల్లా విద్యా శాఖాధికారి రాధాకిషన్, ఆర్.డి.ఓ. సాయి రామ్, మునిసిపల్ కమీషనర్ జానకి రామ్ సాగర్, జిల్లా యువజన సంక్షేమాధికారి నాగరాజ్, డిఎస్పీ సైదులు, తహసీల్దార్లు గంగాప్రసాద్, హరిదీప్ సింగ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో పనిచేస్తున్న వారి సమస్యలు పరిష్కరించాలి



నవ తెలంగాణ-మెదక్ టౌన్

కేజీబీవీ యుఆర్ఎస్‌లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మెదక్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనాధ, వెనకబడిన బాలికలకు విద్యను అందించడం కోసం 2013లో ఏర్పాటు చేయబడిన కస్తూరిబా బాలిక విద్యాలయాల్లో, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది సేవలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి వారి పోస్టుకు కనీస వేతనాన్ని చెల్లించాలని కోరారు. ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ ఎదుట కేజీబీవీ, యుఆర్ఎస్ బోధన, బోధనేతర సిబ్బంది ధర్నా నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం, అధికారులు స్పందించి సత్వరం సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు విశాలాక్షి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరావు, పద్మారావు, కార్యదర్శులు సుధాకర్, బిమ్లా నాయక్, శేఖర్, మెదక్ మండల అధ్యక్షుడు షాకిర్ అలీ, ప్రేమ్ కుమార్, నాగరాణి, శారద, గిరిజ, కవిత, నరసమ్మ మంజుల, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

శారీరక దారుఢ్యానికి క్రీడలు దోహదపడతాయి



నవతెలంగాణ-మెదక్ రూరల్

మానసికోల్లాసానికి, శారీరక దారుఢ్యానికి క్రీడలు దోహదపడతాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. సోమవారం నాడు స్థానిక బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్-2023 క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంచేందుకే ప్రభుత్వం యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్-2023 క్రీడా పోటీలను నిర్వహిస్తుందన్నారు. ఈ నెల 15 నుంచి 17 వరకు మండల స్థాయిలో 5 అంశాలలో క్రీడలను నిర్వహించామన్నారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు జిల్లా స్థాయిలో మూడు రోజుల పాటు 11 అంశాలలో (3) ప్రాంతాలలో క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో గెలుపొందిన విజేతలకు రాష్ట్ర స్థాయిలో జరుగు పోటీలకు పంపుతామన్నారు. వివిధ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారులకు, భోజనం, చల్లని త్రాగు నీరు, ఓఆర్ ఎస్ ప్యాకెట్లు అందిస్తున్నామన్నారు. మండల స్థాయిలో ప్రజాప్రతినిధుల సహకారం మరువలేనిదన్నారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో మూడు రోజుల పాటు నిర్వహించే పోటీలకు ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుంటూ విజయవంతంగా క్రీడా పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ క్రీడాపోటీలలో యువజన సంక్షేమాధికారి నాగరాజ్, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకే సీఎం కప్‌క్రీడా పోటీలు

జెడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి



నవ తెలంగాణ-సంగారెడ్డి

క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో సీఎం కప్ గెలవడమే లక్ష్యంగా ఆయా క్రీడల్లో తలపడాలని జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి క్రీడాకారులకు ఉద్బోధించారు. జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, మాణిక్ రావు, భూపాల్ రెడ్డి, తదితరులతో కలిసి సోమవారం జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడాపోటీలను ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించిన ఈ పోటీల్లో క్రీడా స్ఫూర్తిని చాటుతూ, సహృద్భావ వాతావరణంలో పోటీలను విజయవంతం చేస్తామని క్రీడాకారులచే ప్రతిజ్ఞ చేయించారు. వాలీబాల్, కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకుని లాంఛనంగా పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా సీఎం కప్ -2023 క్రీడా పోటీలను నిర్వహిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామీణ ప్రాంత ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. జిల్లాలో 687 క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో 11 క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రమణ కుమార్, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డి సి సి బి వైస్ చైర్మన్ మాణిక్యం, జిల్లా యువజన క్రీడల అధికారి రామచంద్ర రావు, జిల్లా అధికారులు, ఆయా క్రీడల అసోసియేషన్ అధ్యక్షులు, ఎంపీపీలు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఆర్డీఓలు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

విద్యుత్ అధికారుల గైర్హాజరుపై ఆగ్రహం

పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామాలలో కిందిస్థాయి వరకు ప్రజల్లోకి పథకాలను తీసుకువెళ్లాలని పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. సోమవారం పెద్ద శంకరంపేటలోని ఎంపీపీ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు, మన ఊరు మనబడి కంటి వెలుగు తదితర కార్యక్రమాలను చేపడుతుందన్నారు. మన ఊరు మనబడి ద్వారా ఎంపికైన ప్రభుత్వ పాఠశాలల్లో తొందరగా పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం ప్రారంభం దృష్ట్యా గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టాలని మురికి కాలువలను శుభ్రం చేయించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద లారీల కొరత లేకుండా చూడాలని మొదటగా పెద్ద శంకరంపేట మండలానికి చెందిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చూడాలని సభ్యులు సభా దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎంపీపీ రైస్ మిల్లర్లకు యజమానులకు ఫోన్ చేసి మొదటి ప్రాధాన్యతలో పెద్ద శంకరంపేట మండలానికి చెందిన ధాన్యాన్ని మొత్తం సేకరించాలన్నారు. విద్యుత్ శాఖ ఏఈ ప్రతి మండల సమావేశానికి గైర్హాజరు కావడం పట్ల సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ ఏఈ వారంలోపు పనితీరు మార్చుకోకుంటే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఎంపీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా. నీటిపారుదల శాఖ డి ఈ రోహిణి. వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ రైతుబంధు అధ్యక్షుడు సురేష్ గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ సిద్ధ సంజీవరెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఏడీఏ



నవతెలంగాణ-చేగుంట

రైతులు వరి ధాన్యం తాలు, చెత్తాచెదారం లేకుండా చూడాలని రామాయంపేట ఏడీఏ వసంత సుగుణ అన్నారు. చేగుంట మండలంలోని చందాయిపేట, మక్కరాజిపేట గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రామాయంపేట ఏడీఏ వసంత సుగుణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకు వచ్చేటప్పుడు తాలు, చెత్త చెదారం లేకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న వివిధ రికార్డులను పరిశీలించి సాంకేతిక సమస్యలను పరిష్కరించారు. ఏఈఓలు మాధవి, భువనేశ్వరి, సెంటర్ ఇంఛార్జిలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-నిజాంపేట : నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్, ఆర్ఐ గంగాధర్ గౌడ్‌లను సోమవారం గ్రామ ఉపసర్పంచ్ కొమ్మాట బాబు, మాజీ సొసైటీ చైర్మన్ కిష్టా రెడ్డి ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ఉప సర్పంచ్ శేఖర్, సిద్ధరాంరెడ్డి, గెరిగంటి బాబు, తాడెం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

మండల మహిళా సమాఖ్య సమావేశం



నవతెలంగాణ- నిజాంపేట

మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య నెల వారి సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ సంఘాల పని తీరు బ్యాంకు, స్త్రీ నిధి, సామాజిక పెట్టుబడి రుణాలు, సభ్యురాలి కుటుంబ జీవనోపాధి ప్రణాళిక, సంఘం సూక్ష్మ రుణ ప్రణాళికల గురించి చర్చించారు. సకాలంలో తీసుకున్న రుణా లు చెల్లించి ఆర్థికంగా ఎదుగాలని సూచించారు. ఈ సమావేశం లో మండల సమాఖ్య పాలకవర్గం రేవతి, స్వప్న, ఎపిఎం వెంకటస్వామి, సీసీ లక్ష్మి, అకౌంటెంట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ స్వామి, గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.

జాతర ఉత్సవాలకు రావాలని ఆహ్వానం



నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ 12వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 24. 25 తేదీలలో నిర్వహించే జాతర ఉత్సవాలకు రావాలని కోరుతూ సోమవారం గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌లకు ఆహ్వానం పలికారు. హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే మదన్ రెడ్డిని, ముషీరాబాద్‌లోని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి నివాసానికి వెళ్లి సునీత రెడ్డిని, గౌడ సంఘం నాయకులు ఆహ్వాన పత్రిక అందజేసి జాతర ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు యాద గౌడ్, సత్యం గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్ ఆంజనేయులు గౌడ్, అనిల్ గౌడ్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని దంతాన్ పల్లి గ్రామానికి చెందిన కన్నారం దుర్గమ్మ గత కొద్ది రోజుల కిందట మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న. పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాం రెడ్డి సోమవారం దంతాన్ పల్లి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి. తన వంతు సాయంగా రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఎంపిటిసి ఆకుల ఇంద్ర శ్రీనివాస్ ,దంతాన్ పల్లి సర్పంచ్ దుర్గేష్, ఉప సర్పంచ్ నాగేశ్వరరావు, నాయకులు నర్సింలు, మోహన్ రెడ్డి, వెంకటేశం, నాగరాజ్ ,వెంకటేశం, భాను, శ్రీధర్ ,పాల్గొన్నారు.

రవీందర్ గౌడ్‌కు సన్మానం



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల నూతన గౌడ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన కొడకంచి రవీందర్ గౌడ్‌ను సోమవా రం సేవా రత్న అవార్డు గ్రహీత బీఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి బండారి గంగాధర్, రవీందర్ గౌడ్‌లు శాలువాతో సన్మానించారు. శివంపేట మాజీ సర్పంచ్ నవీన్ గుప్తా, నాయకులు శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్, రాజు గౌడ్, పిల్లుట్ల విద్యా కమిటీ చైర్మన్ పిల్లి మధు, ఉన్నారు.

బాధితుడికి ఐదువేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-నర్సాపూర్ : మండల కేంద్రమైన శివం పేట గ్రామానికి చెందిన గోమా రం పెంటయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విష యం తెలుసుకున్న జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా సోమవారం తన వంతు సహాయంగా బాధితుడు గోమారం పెంటయ్యకు రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్, వార్డు సభ్యులు వంజరి కొండల్, పంబల్ల సంతోష, పిట్ల కృష్ణ, తదితరులు ఉన్నారు.

వధువు వివాహానికి పుస్తె మట్టెల వితరణ

నవతెలంగాణ-నిజాంపేట : మండల కేంద్రంలో సోమవారం గ్రామానికి చెందిన బండారి యాదయ్య , యాదమ్మల కుమార్తె అఖిల వివాహానికి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో కంఠారెడ్డి చంద్రారెడ్డి పుస్తె మట్టెలు అందజేశారు పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తె మట్టెలు అందజేయడం సంతృప్తికరంగా ఉందని చంద్రారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, భూమా గౌడ్, కుమ్మరి సిద్ధ రాములు, ఎర్ర ఎల్లయ్య పాస్టర్ యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో సోమవారం గ్రామానికి చెందిన కోతి రాములు రాజవ్వల కుమార్తె వివాహానికి మండల జడ్పీటీసీ పంజా విజయకుమార్ సహకారంతో చల్మెడ సర్పంచ్ నరసింహారెడ్డి, చేతుల మీదుగా పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తుమ్మల రమేష్,వార్డ్ మెంబరు బొమ్మేనా కిష్టయ్య బండదేవరాజు, రామాంజగౌడ్, బొమ్మేనా శ్రీనివాస్, కనకరాజు రెడ్డి యాదగిరి, రాగుల స్వామి, బొమ్మేనా మల్లేశం, ఎల్లయ్య ఆకుల ఎల్లం, గంగాధర్ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The general public hereby informed that **SHAIK IBRAHIM S/O. SHAIK MOHINUDDIN,** aged about 38 years, Occ: Agriculture, Resident of H.No.1-24, Shabashpally Village, Shivampet Mandal, Medak District., has approached the Shriram Finance Ltd., Balanagar Branch, Hyderabad., by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title,interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **SHAIK IBRAHIM S/O. SHAIK MOHINUDDIN,** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

A1l that the land in Sy.No. 2/E/1, (as per Dharani Sy.No. 2/E/1/2), Extent181.5 Sq.Yds., Situated at Shabashpally Village, Shivampet Mandal, Medak District., and bounded by:NORTH : Open Place of Vendor.SOUTH : House of Ismail.
EAST : Grampanchayat Road.
WEST : House of Janimiya.

R. VENKATESHWAR RAO B.A., L.L.B., Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE LIMITED.
5-3-29, Near Ramlayam Temple, Kukatpally, Hyderabad – 72.
Cell.:9391093566, 8519985749 Email Id: Venkateshwarraoadv@gmail.com



ప్రారంభమైన శ్రీ మహంకాలమ్మ విగ్రహ పునఃప్రతిష్ఠ ఉత్సవాలు



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ శ్రీ మహంకాలమ్మ దేవాలయంలో వెలిసిన శ్రీ మహంకాళి అమ్మ విగ్రహ పున: ప్రతిష్ఠ ఉత్సవాలు సోమవారం నుంచి అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఎనిమిది గంటల నుంచి గోపూజ, గణపతి పూజా, స్వస్తి వచనము, అఖండ దీపస్థాపన, అంకురార్పణ, దీక్ష ధారణ, మంటప సంస్కారములు, కలశ స్థాపన, అగ్నిప్రతిష్ఠ, ఆవాహిత దేవతాహూమములు, జలాధివాసము, అధివాసాంగహూమం, యంత్ర పుష్పం, తదితర కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మహకాళి అమ్మ విగ్రహ పున: ప్రతిష్ఠ మహెూత్సవ నిర్వాహకులు మొర్సు నరసింహారెడ్డి , మొర్సు ప్రశాంత్ రెడ్డి, మొర్సు నరసింహారెడ్డి మొర్సు చంద్రశేఖర్ రెడ్డి,విభీషన్ రెడ్డి రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి, పి.కృష్ణా రెడ్డి, పురోహితులు మాధవ శర్మ, బావనంద శర్మ, గ్రామస్తులు తదితరులున్నారు.

ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి



- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి
- సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టిన వీవోఏలు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్: ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఐకేపీ వీవోఏలు సిద్దిపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోపాలస్వామి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తున్న వారందరికీ రూ.10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. వీవోఏలకు సెర్ప్ నుండి ఐడీ కార్డులు ఇవ్వాలన్నారు. గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెలా వేతనాలు వీవోఏల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలన్నారు. జాబ్‌చార్ట్‌తో సంబంధం లేని అన్లైన్ పనులతో సహా ఇతర పనుల నుండి వారికి మినహాయింపు ఇవ్వాలన్నారు. అర్హులైన వీవోఏలను సీసీలుగా ప్రమోషన్స్ కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శశిధర్, రవికుమార్, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

తోర్నాల వ్యవసాయ పరిశోధన స్థానంలో విత్తన మేళా

- ప్రధాన శాస్త్రవేత్త ,హెడ్ డా.ఎస్. శ్రీదేవి



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

తోర్నాల వ్యవసాయ పరిశోధన స్థానంలో బుధవారం విత్తన మేళ నిర్వహిస్తున్నట్లు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ శ్రీదేవి తెలిపారు. వరి, కంది విత్తనాలు విక్రయానికి అందుబాటులో ఉన్నాయన్నారు. వరిలో రకాలు జెజిఎల్- 24423 (జగిత్యాల వరి-1), కెఎన్ఎం-118 (కునారం సన్నలు) కెఎన్ఎం-1638(కునారం వరి-2), డబ్ల్యుజిఎల్-44(సిద్ది), డబ్ల్యుజిఎల్-962(వరంగల్ వరి-2) ఉన్నాయని తెలిపారు. అలాగే కందిలో రకాలైన డబ్ల్యుఆర్ జి ఈ -97(వరంగల్-1), వీటితోపాటు తృణధాన్య పంట, రాగి పచ్చిరొట్ట ఎరువు, జనుము, సేంద్రియ ఎరువు, వర్మి కంపోస్ట్ రైతులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. కావున రైతులు ఈ విత్తన మేళ కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకొని నాణ్యమైన విత్తనాన్ని కొనుగోలు చేసి అధిక దిగుబడులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు శాస్త్రవేత్తల చర్చాగోష్ఠి కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున రైతులు వివిధ పంటల సాగులో ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.

సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామంలో సోమవారం సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు చిత్రపటాలకు కుల సంఘాల నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కమ్మరి, కుమ్మరి,రజక, నాయి బ్రహణ, పద్మశాలి కులాల నాయకులు, గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్, వైస్ ఎంపీపీ రేణుక వేణుగోపాల చారి, రజక సంఘం మండల నాయకులు రమేష్, రైతుబంధు సమితి అధ్యక్షులు నరేష్, సీనియర్ నాయకులు వీర్య నాయక్ మాజీ ఎంపీటీసీ ఓజయ్య మాజి ఉపసర్పంచ్ తిరుపతి, మాజీ మండల యూత్ అధ్యక్షుడు బుద్ది తిరుపతి, మంగళారపు సత్తయ్య, డీ.తిరుపతి, టి. శీను, కనకయ్య పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద 2005 సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరు భూమయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శికి బోర్డు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2005 సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు దూడ మృతి



నవతెలంగాణ-నంగునూరు

పిడుగుపాటుకు దూడ మృతి చెందిన ఘటన నంగునూరులో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గడబోయిన మల్లయ్య వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రోజు మాదిరిగా తన పశువులు వ్యవసాయ బావి వద్ద కట్టేసి ఆదివారం రాత్రి ఇంటికి చేరుకున్నాడు. సోమవారం తెల్ల వారుజమున ఈదురు గాలులు, భారీ శబ్దాలతో కూడిన పిడుగుపాటుకు పాలు తాగే దూడ అక్కడికక్కడే మృతి చెందింది. తెల్లవారుజామున పాలు పితకడానికి వచ్చిన మల్లయ్యకు మృతి చెందిన లేగ దూడ కనిపించింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు విజ్ఞప్తి చేశారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ



నవతెలంగాణ-సిద్దిపేట

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, గతంలో సౌకర్యాలు ఉండేవి కావని, మంత్రి హరీశ్ రావు సహకారంతో అన్ని రకాల క్రీడలు నేర్చుకోవడానికి సౌకర్యాలు ఉన్నాయని జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ అన్నారు. సోమవారం జయశంకర్ క్రీడా మైదానంలో సీఎం క్రీడలను అదనపు కలెక్టర్ ముజమిల్ ఖాన్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి , జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదగాలని అన్నారు. 11 రకాల క్రీడలకు పోటీలను నిర్వహించుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడాకారులు జిల్లాకు, తమ తల్లిదండ్రులకు, మంత్రి హరీశ్ రావుకు పేరు తెచ్చే విధంగా ఆటల్లో రాణించాలని అన్నారు. అదనపు కలెక్టర్ ముజమిల్‌ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహం ఇస్తుందన్నారు. అన్ని రకాల సౌకర్యాలు సిద్దిపేటలో మంత్రి సహకారంతో ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివై ఎస్ ఓ నాగేందర్, వివిధ క్రీడ సంఘాల సభ్యులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

భయపెట్టిస్తున్న వర్షం



- ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల ఎదిరిచూపులు
- టార్పాలిన్ కావర్లు లేక ఇబ్బందులు
- సరిపడా తాలుయంత్రాలు లేవు

నవతెలంగాణ-వర్గల్

వర్గల్ మండలవ్యాప్తంగా ఈ యాసంగి కాలంలో 9,385 ఎకరాలలో వరి పంటను సాగుచేసినట్లు వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. మండలంలోని 27 గ్రామాలకుగాను మండలవ్యాప్తంగా మైలారం, మాజిద్ పల్లి, మీనాజీపేట్, నాచారం, నెంటూర్, శాకారం, వర్గల్, వేలూరు, తునికి ఖల్సా గ్రామాల్లో మొత్తం 9 ఐకేపీ సెంటర్ల ద్వారా వడ్ల కొనుకోలు ప్రక్రియ కొనసాగిస్తున్నారు. ఐకేపీ సెంటర్లలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లు ఆలస్యంగా తీసుకోవడంతో కొనుగోలు ప్రక్రియ మరింత ఆలస్యమవుతోంది. మరో రెండు రోజులు వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ సోమవారం తెలిపింది. వర్ష సూచనలు వినగానే రైతులు ధాన్యం దాడుస్తుందేమోనని భయపడుతున్నారు. ధాన్యం తడవకుండా ఉండడానికి టార్పాలిన్ కావర్లు అద్దెకు తెచ్చి కప్పుతున్నారు. దీనితో రోజువారీ అద్దె రైతులకు భారంగా మారుతోంది. వరి కోతల సమయాల్లో వర్షం పడడం... నేల ఎక్కువగా తడిగా (బురద) ఉండడంతో చిన్న వరి కోత యంత్రాలతో పనులు సాగకపోవడం... పెద్ద వరి కోత యంత్రాలతో కోయడంతో రైతులపై అధిక భారం పడుతున్నది.

> యాసంగి పంట చేతికొచ్చింది. రోడ్లపై, కల్లాలో ఎక్కడ చూసినా ధాన్యపు రాశులు కనిపిస్తున్నాయి. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్మటానికి రైతులు ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు! ఐకేపీ సెంటర్లలో ఎక్కువ ధాన్యం ఉండడంతో సరైన సౌకర్యాలు లేనందున తూకం చేయడంలో ఆలస్యమవుతోంది. దీంతో రైతులు ఐకేపీ సెంటర్ల వద్ద పాడిగాపులు కాస్తున్నారు.

తాలు యంత్రాలు లేక ఇబ్బందులు

కొన్ని ఐకేపీ సెంటర్లలో ఒకే తాలు యంత్రం ఉంది.



తాలు యంత్రాల కొరత వలన రైతులు ఇబ్బదులు ఎదుర్కొంటున్నారు. శాకారం ఐకేపీ సెంటర్లో (అంబర్ పేట స్ 8వారులో) ఒకే యంత్రానికి సీరియల్ కడుతూ వంతులవారీగా తాలు పడుతున్నారు. యంత్రాలు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారం రోజుల పాటు ఐకేపీ సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారు. వారం రోజులు గడుస్తున్నా వారి ధాన్యం తూకం చేయకపోవడంతో ఐకేపీ సెంటర్ల నిర్వహణపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

అగ్గువకే వడ్లు కొంటున్న దళారులు

ఐకేపీ సెంటర్ల చుట్టు తిరిగే ఓపిక లేక, వర్షం భయంతో కొంతమంది రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. ఐకేపీ సెంటర్లలో క్వింటాల్‌కి ఏ - గ్రేడ్ ధాన్యం రూ 1,960, బి - గ్రేడ్ ధాన్యానికి రూ.1,940 మద్దతు ధర నిర్ణయించగా దళారులు మేలురకం ధాన్యం క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.1,750 పెట్టి కొనుగోలు చేస్తున్నారు. ధాన్యం కొనుగోలులో హమాలీ, రవాణా ఖర్చులు కూడా రైతులు భరిస్తేనే ధాన్యం కొనుగోలుకు మొగ్గు చూపుతున్నారు. దళారులకు అమ్మి నష్టపోవడం ఇష్టం లేని రైతులు ఐకేపీ సెంటర్ల చుట్టూ తిరగాల్సి వస్తుంది. ఐకేపీ సెంటర్లలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు వేగవంతం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

వారం గడుస్తోంది



నాకు మూడు ఎకరాల పొలం ఉన్నది. ఈ సంవత్సరం దిగుబడి అంతంత మాత్రంగానే ఉన్నది. గత వారం రోజుల క్రితం ఐకేపీ సెంటర్లోకి మా వడ్లను తీసుకొచ్చాను. సీరియల్ ఉండడంతో ఇంకా వడ్లు తూకం చేయలేదు. వారం రోజుల నుండి ఐకేపీ సెంటర్ల చుట్టే తిరగాల్సి వస్తుంది. అధికారులు స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి.

– వంగ సంజీవ రెడ్డి(రైతు)

వర్షంతో భయం



నిన్న కురిసిన తేలికపాటి వర్షానికే ఇబ్బందులు పడ్డాం. మళ్లీ వర్షం వస్తే ధాన్యం తడిస్తే కొనుగోలు చేయడంలో మరింత ఆలస్యం అవుతుంది. ఇప్పటికే వారం రోజులు గడుస్తున్నా మా ధాన్యం తూకం చేయలేదు. తాలు యంత్రాలు సరిపడా లేవు. ధాన్యం లోడింగ్ ఆలస్యం కావడంతో కొనుగో లుకు ఆలస్యం అవుతుంది. ధాన్యం కొనుగోళ్లకు సరిపడా ఏర్పాట్లు చేసి కొనుగోళ్లను వేగవంతం చేయాలి.

– దాచారం ప్రవీణ్ (రైతు)

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవతెలంగాణ-తొగుట

వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం తొగుట మండలంలోని రాంపూ ర్, మండల కేంద్రం మార్కెట్ యార్డు, తుక్కాపుర్ గ్రామాలలో నిర్వహిస్తున్న కొనుగోలు సెంటర్లను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సెంటర్లలో ధాన్యం కొనుగోలు సజావుగా జరుగుతున్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు.కొనుగోలు కేంద్రంలో గల వసతులను కొనుగోళ్ళు నిర్వహణ గురించి ఆరా తీశారు. ధాన్యం కొనుగోళ్ళలో ఎటువంటి జాప్యం లేకుండా కొనుగోళ్ళు జరిపి ధాన్యాన్ని రైస్ మిల్లులకు వెను వెంటనే తరలించాలని అధికారులను ఆదేశించా రు.హమాలీల సంఖ్య పెంచి ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా తగు మౌలిక సదుపాయాలు కల్పించాలని కొనుగొలు కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు.రైస్ మిల్లులో ఎలాంటి జాప్యం లేకుండా ధాన్యం దిగుమతి చెసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా మేనేజర్ పౌర సరఫరాల సంస్థ హరీష్ ను ఆదేశించారు.ఎఫ్ఏక్యూ ధాన్యా న్ని కూడా తాలు,తూకం పేరిట కోతలు విధిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతుల కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయ్యాలన్నారు.ఆకాల వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరు వచ్చే సిజన్ లో ఒక నేల ముందే వరి నాటు పక్రియ ప్రారంభిస్తే ఎలాంటి నష్టాలు జరిగ వని దానికి సిద్ధం కావాలని రైతులకు సూచించా రు.ఇంకా వరికోతలు జరపని రైతులు త్వరగా కోసి ఐకెపి సెంటర్లకు ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. 10 రోజుల్లో వర్షకాలం ప్రారంభం అవుతుందని అంతకన్నా ముందే రైతులు ధాన్యాన్ని అమ్ముకు నేలా చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జహీర్,మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య.ఎపియం మగ్ధం అలీ తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ శ్రీహరి గౌడ్



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

ప్రజల ఆరోగ్యమే కేసీఆర్ లక్ష్యం అని ఎంపీపీ శ్రీదేవి జెడ్పీటీసీ శ్రీహరి గౌడ్ అన్నారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండలం పరిధిలోని రాంపూర్ గ్రామంలో రెండవ విడత ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరీర అవయవాలలో అతి ముఖ్యమైనది కన్ను కాబట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టిలోపం నివారణ అరికట్టాలని ఉద్దేశంతో రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైతే ఆపరేషన్లకు కూడా ఉచితంగానే చేస్తారన్నారు. కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్షపతి డాక్టర్ కిరణ్, ఉప సర్పంచ్ విట్టల్ రెడ్డి, వార్డు సభ్యులు కనకవ్వ, రాజిరెడ్డి, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-మద్దూరు

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దోమ బాలమణి బాలకృష్ణ కోరారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. నిరుపేదలకు కంటి వెలుగు కార్యక్రమంతో ఎంతో లబ్ది చేకూరుతుందని ఆమె తెలిపారు గ్రామంలో ఉన్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆమె కోరారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెప్యాలా రేణుక, పంచాయతీ కార్యదర్శి అనిత , వార్డు సభ్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్ పల్లిలో మంగళవారం ముగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. సుమారు పది రోజులపాటు జరిగిన కంటి వెలుగు క్యాంపులో 1700 మందికి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి అద్దాలను అందజేసినట్లు సిబ్బంది తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామంలో చేపట్టి గ్రామస్తులకు అద్దాలు అందించి అవసరం ఉన్నవారికి పై ఆసుపత్రికి రెఫర్ చేసి ఇంతటి చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన సిబ్బందికి స్థానిక సర్పంచ్ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాబు కంటి వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా భాగ్యరెడ్డి జయంతి వేడుకలు



నవతెలంగాణ-దుబ్బాక: దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో భాగ్యరెడ్డి వర్మ 135వ జయంతి సందర్భంగా శనివారం 11,14 వార్డుల కౌన్సిలర్లు నందాల శ్రీజ శ్రీకాంత్, ఆస యాదగిరి, మాల మహానాడు రాష్ట్ర నాయకులు ర్యాకం శ్రీరాములు ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, భాగ్యరెడ్డి వర్మ అంటరానితనం, అస్పృశ్యత నివారణకై అనేక సంస్కరణ చేపట్టడం జరిగిందన్నారు. ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు పలు విద్యాసంస్థల్ని నెలకొల్పి ఉన్నత చదువులు అందించిన గొప్ప సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని కొనియాడారు. ఆస రవి, ఆస చిన్న ముత్యం, బిట్ల యాదగిరి, కొదారి శంకర్, బండ నర్సింలు, కొదారి రమేష్, రాంప్రసాద్, నర్సింలు, స్వామి, సత్తయ్య, పలువురున్నారు.



నవతెలంగాణ-బెజ్జంకి: ఏఐఏవైఎస్ మండలాధ్యక్షుడు దీటీ బాలనర్సు ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద భాగ్యరెడ్డి చిత్రపటానికి ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి స్మరించుకున్నారు. జిల్లా, మండల ప్రజా సంఘాల నాయకులు హజరయ్యారు.

నవతెలంగాణ-దుబ్బాక: తెలంగాణ వైతాళికుడు, జోగిని దేవదాసు వ్యవస్థల నిర్మూలన కోసం పాటుపడిన గొప్ప సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని, ఆయన సేవలు అందరికీ ఆదర్శప్రాయమని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు. సోమవారం దుబ్బాక పురపాలక సంఘం కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన, జంతుబలుల నిషేధం, అంటు వ్యాధుల నిర్మూలన కోసం ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని కొనియాడారు. 14,16 వార్డుల కౌన్సిలర్లు ఆస యాదగిరి, దేవుని లలిత చంద్రయ్య, మున్సిపల్, మెప్మా సిబ్బంది ఉన్నారు.



నవతెలంగాణ- గజ్వేల్: అంబేద్కర్ సంఘం అధ్యక్షులు యాదగిరి, మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి,. అభినవ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు బైరం శివకుమార్ ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ చేసిన పోరాటాలు కేవలం నిజాం రాజ్యానికి మాత్రమే పరిమితం కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో సోకం సురేష్ .గంట స్వామి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ – సిద్దిపేట: పట్టణానికి చెందిన దివ్యాంగుడు కనకయ్య గత మూడు నెలల క్రితం గుండెపోటుతో మరణించగా , వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో సిద్దిపేట పట్టణం చెందిన దివ్యాంగులు కలిసి రూ 10 వేల ఆర్థిక సహాయం అందించినట్లు శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, బాలమణి, నారాయణ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ ప్రభుత్వం కనకయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు రాజు , రాణి , రంజిత్ రెడ్డి , సాంసన్, అంజి, శ్రీనివాస్ , యాదగిరి ,తదితరులు పాల్గొన్నారు.



ప్రతి గ్రామంలో ధాన్యం సేకరించాలి

- బిజెపి మండలాధ్యక్షుడు అశోక్ గౌడ్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలంలో ప్రతి గ్రామంలో వడ్లు కొనుగోలు కేంద్ర లలోని వడ్లు త్వరగా కొనుగోలు చేయాలని గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ మండలంలో అన్ని గ్రామాల్లో రైతులు ధాన్యాలు కొనుగోలు చేయాలని సకాలంలో డబ్బులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. వడగళ్ల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని లేని ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఇంకో నాలుగు ఐదు రోజులో రోణి సమీపిస్తుది కావున రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. వడ్ల ను అధికారులు యుద్ధ ప్రతిపదికన కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వడగళ్ల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గజ్వేల్ అసెంబ్లీ కో కన్వీనర్ బండారి మహేష్. మండల ప్రధానకార్యదర్శి వంజరి రాజు .కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు పంజా బాలయ్య బిజెవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్ప స్వామి మండల నాయకులు కుమార్ రాజేష్ తదితరులు పాల్గోన్నరు.

నర్సన్నపేటలో నాభి శిలా ప్రతిష్ఠ కార్యక్రమం



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండల పరిధిలోని సిఎం కెసిఆర్ దత్తత గ్రామమైన నర్సన్నపేటలో నాభి శిలా ప్రతిష్ఠ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కానుగంటి మాధవి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ,వేద పండితుల మంత్రోచ్చరణలతో మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మర్కుక్ మండల జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్ లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పూడెం శ్రీనివాస్ రెడ్డి, కానుగంటి మహేందర్ రెడ్డి, కానుగంటి మాధవరెడ్డి ,కానుగంటి ఎల్లారెడ్డి ,బూకల పర్వతాలు ,కానుగంటి మహిపాల్ రెడ్డి, పూడెం జశ్వంత్ రెడ్డి ,పూడెం స్వామి రెడ్డి, శేకటి ఐలయ్య,నాభి శిలా పూజలో పాల్గొన్న 11 మంది జంటలు పసుపు వస్త్రాలు ధరించి పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఆకాల వర్షంతో తడిసిన ధాన్యం



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి కోనుగోలు కేంద్రాల్లో నిల్వ చేసిన ధాన్యం తడిసిపోయింది. ఆరబెట్టినా ధాన్యం తడవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గంట సేపు భారీ వర్షం పడడంతో వర్షం ధాటికి నిల్వ ఉంచిన ధాన్యం కొట్టుకపోయింది. గాలి దుమారంతో కురిసిన వానతో తెంపేందుకు సిద్దంగా ఉన్న మామిడికాయలు నేలరాలాయి. గాలికి చెట్లు విరిగాయి. కూరగాయల పంటలకు కూడా నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు. ఉరుములు, మెరుపులతో బలమైన గాలి రావడంతో కరెంట్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఉదయం నుంచి తీవ్రంగా ఎండ ఉండగా, సాయంత్రం విపరీతంగా వీచిన గాలి ధాటికి నీడ, నిలువ కోసం రైతులు ఉరుకులు, పరుగులు తీశారు. మంగళవారం నంగునూరు మండలంలోని కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, సోసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్ తదితరులు సందర్శించారు. వెంట వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ విషయంపై రెవిన్యూ, వ్యవసాయ అధికారులను వివరణ కోరగా మంగళవారం క్షేత్రస్థాయి పర్యటన చూసి అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు.

వెనుకబడిన కుల వృత్తులను గుర్తించాలి

- రాష్ట్ర నాయకులు పోతురాజు రవీందర్



నవతెలంగాణ-మిరుదొడ్డి

రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని తీసుకున్న నిర్ణయం హర్షనీయమని, అదేవిధంగా బైండ్ల, పోతరాజు, పంబల కుల వృత్తి కళాకారులను గుర్తించాలని బైండ్ల పోతరాజుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు పోతరాజు రవీందర్ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గ్రామాల్లో బైండ్ల పోతరాజులు, పంబాలి వారు గ్రామ దేవతలకు పండుగలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. గ్రామ దేవతలకు పండుగలు చేసి బతుకుతున్న కుల వృత్తి కళాకారుల బతుకులు నేడు దయనీయ స్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పండుగలు, పనులు లేక పస్తులు ఉండే పరిస్థితి దాపురిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పూట గడవని పరిస్థితులు ఏర్పడ్డాయని వివరించారు. తెలంగాణ ఉద్యమంలో పోతరాజు వేషాదారణలతో ఆటపాటలు ఆడామని తెలిపారు. సాంస్కృతిక సారధిలో పోతరాజు కళాకారులకు గుర్తింపు లేకుండా పోయిందని చెప్పారు.

కూడవెళ్లి ఆలయంలో ఎంపీ పూజలు



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

అక్బురుపేట భూంపల్లి మండలంలో దక్షిణ కాశీగా పేరుపొందిన కూడవెళ్లి రామలింగేశ్వర స్వామి వారికి సోమవారం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీ వెంట కూడవెళ్లి ఆలయ కమిటీ చైర్మన్ పూజారి చంద్రం, కమిటీ సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్ షేర్ల కైలాష్, ఏఎంసీ చైర్మన్ చింతల జ్యోతి కృష్ణ, చిన్న నిజాంపేట ఎంపిటిసి , బీఆర్ఎస్ అక్బుర్ పేట భూంపల్లి మండలాధ్యక్షుడు జీడిపల్లి రవి, ఉమ్మడి మెదక్ జిల్లా టెలికం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, ఆలయ అర్చకులు సంకేత్ శర్మ ,శ్రీనివాసచార్యులు, పలువురు పాల్గొన్నారు

బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన వికలాంగుడు వెంకటేష్ కుటుంబ సభ్యులను ఇందుప్రియల్ ఎంపీటీసీ వీరమ్మ మల్లేష్ సోమవారం పరామర్శించి ఆర్థిక సహాయంతో పాటు ఒక క్వింటాల్ బియ్యం అందించారు. అలాగే సూరంపల్లి కుమార్ కూడా 50 కిలోల బియ్యం సాయం చేశారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో సర్పంచ్ సూరంపల్లి శ్యామల కుమార్, వీరమ్మ మల్లేశం మాట్లాడుతూ పిల్లల కోసం గ్రామంలోని మానవత్వవాదులు ముందుకొచ్చి ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వెంకటేష్ కుటుంబాన్ని ఆదుకోవడం కోసం ప్రయత్నం చేయాలని కోరారు. అదే మాదిరిగా సిద్దిపేట జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబాన్ని ఆదుకునే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంబగ యాదగిరి, బిఆర్ఎస్ నాయకులు, పోతరాజు భాస్కర్, సూర్య ప్రకాష్, సంభాగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల్లో ఫలితాలు మిశ్రమం

- అడ్మిషన్ల కోసం జోరుగా సాగుతున్న ప్రచారం



నవతెలంగాణ-గజ్వేల్

ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. ప్రచారం మాత్రం జోరుగా చేసుకుంటున్నారు. ఇటీవల విడుదలైన ఫలితాలను పరిశీలించి విద్యార్థుల తల్లిదండ్రులు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. వేలాది డబ్బులు కుమ్మరిస్తున్నా ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, పాఠశాలలు ఫలితాలు సాధించడంలో మిశ్రమ స్పందన వచ్చింది. వచ్చే విద్యాసంస్థలోకి తమ తమ పాఠశాల, కళాశాలలో చేరాలని యజమానులు గ్రామాల్లో చుట్టేస్తున్నారు. మీ కళాశాలలోని పాఠశాలలో ఉత్తీర్ణ శాతం ఎంత వరకు వచ్చాయని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. యజమాన్యం మాత్రం గొప్పలు చెప్పుకుంటుంది. అత్యధికంగా ఫీజులు వసూలు చేస్తూ కార్పొరేట్ విద్యను అందిస్తున్నామని చెబుతున్న పాఠశాలలు, కళాశాలలు యజమానులు విద్యార్థుల తల్లిదండ్రుల జేబులకు చిల్లులు కొడుతున్నారు. బస్సులు, డ్రెస్సులు, బుక్స్ తదితర వాటి పేరిట లక్షల రూపాయలు యజమాన్యం వసూలు చేస్తుందని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. రెక్కలు ముక్కలు చేసుకుని పిల్లలను చదివిస్తున్న ఫలితాలు రాకపోవడంతో ఆవేద చెందుతున్నారు.

ఇటీవల సిద్దిపేట జిల్లాలో ఉన్న ఇంటర్మీడియట్ కళాశాలలో ఉత్తీర్ణ శాతం ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకటించింది. దీంతో విద్యావంతులైన తల్లిదండ్రులు ఆయా కళాశాల యజమాన్యాన్ని నిలదీస్తున్నారు. గొప్పలు చెప్పుకొని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పాఠశాల కళాశాలలో చేర్పించుకొని విద్యావృత్తిని పూర్తిస్థాయిలో వ్యాపారంగా మార్చేస్తున్నారు. సిద్దిపేట, గజ్వేల్ పట్టణంలో ఉన్న జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలను పరిశీలిస్తే విచిత్రంగా ఉంది. ఫలితాలు వచ్చిన రోజు బాణాసంచాలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. కానీ ఆ కళాశాలలు ఫలితాలు చూస్తే తల్లిదండ్రులు మండిపడుతున్నారు.

గజ్వేల్ పట్టణంలో...

గజ్వేల్ పట్టణంలోని విశ్వతేజ కళాశాలలో 300 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో 103 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఈ కళాశాల కేవలం 34.33 పర్సంటేజీ తో సరిపుచ్చుకుంది. జీఎంఆర్ కళాశాల మొత్తం 279 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 101 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణ తా సాధించారు. ఈ కళాశాల 36.20 శాతం పర్సంటేజీ సరిపెట్టుకుంది. అదేవిధంగా జీఎంఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల లో 20 మంది విద్యార్థులకు హాజరు కాగా కేవలం ఐదుగురు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. అంటే 25.00 పర్సంటేజ్ వచ్చింది. అదేవిధంగా గీతాంజలి కళాశాలలో 298 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 182 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ కళాశాల 61.07 ఉత్తీర్ణత శాతం సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిందని చెప్పాలి. ప్రగతి ఒకేషనల్ జూనియర్ కళాశాల లో 420 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 226 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ కళాశాల 53.81 పర్సంటేజీ వచ్చిందని ఇంటర్మీడియట్ బోర్డు లెక్కలు చెబుతున్నాయి నాగార్జున వొకేషనల్ జూనియర్ కళాశాల 200 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 48 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు.24.00 పర్సంటేజీ శాతం వచ్చింది. శ్రీ గణ సరస్వతి ఒకేషనల్ జూనియర్ కళాశాల 240 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 100 మంది విద్యార్థుల ఉత్తీర్ణత సాధించారు. ఈ కళాశాల 41.67 పర్సంటేజీ పొందింది.

సిద్దిపేట జిల్లా కేంద్రంలో..

గురుకృప జూనియర్ కళాశాల లో 304 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా 182 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. కాగా కళాశాల 59.87 పర్సంటేజీ తో సరిపెట్టుకుందని ఇంటర్ బోర్డు లెక్కలు చెబుతున్నాయి. పవిత్ర జూనియర్ కళాశాల 134 విద్యార్థులు పరీక్షలు రాయగా 60 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత పొందారు. ఈ కళాశాల 44.78 పర్సంటేజీ శాతం వచ్చింది. మాస్టర్ మైండ్ జూనియర్ కళాశాల లో 526 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 297 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. ఈ కళాశాల 56.46 శాతం పర్సంటేజ్ వచ్చింది. న్యూ జనరేషన్ జూనియర్ కళాశాల లో 304 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 131 మంది విద్యార్థులు మాత్రం ఉత్తీర్ణత సాధించారు.43.09 పర్సంటేజీ సాధించింది. ఉజ్వల జూనియర్ కళాశాల 263 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 89 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. కళాశాల పర్సెంటేజ్ 33.84 మాత్రమే వచ్చింది. ప్రతిభా భారతి జూనియర్ కళాశాల 436 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 223 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ కళాశాల 51.15 పర్సంటేజ్ లో నిలిచింది. శ్రీనివాస ఒకేషనల్ కళాశాల లో 25 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 12 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఈ కళాశాల 48.00 పర్సంటేజీ వచ్చింది. శ్రీ చైతన్య ఒకేషనల్ కళాశాల 67 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 33 మంది విద్యార్థులే ఉత్తీర్ణత సాధించారు.49.25 శాతం పర్సంటేజ్ వచ్చింది. ప్రతిమ ఒకేషనల్ జూనియర్ కళాశాల లో 86 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 32 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. కాదా 37.21 శాతం పర్సంటేజ్ వచ్చింది. ఏదేమైనా ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల ఫలితాలు విద్యార్థుల తల్లిదండ్రులను ఆందోళన కలిగిస్తున్నాయి.

గోనె సంచులు లేక నిలిచిపోయిన ధాన్యం కొనుగోళ్లు

- కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సీపీఐ(ఎం) బృందం

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో వెంటనే గోనె సంచుల కొరతను నివారించి నిలిచిపోయిన ధాన్యం కొనుగోళ్లను వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ముస్త్యాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీపీఐ (ఎం) బృందం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకట మావో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రకటించినప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గోనె సంచులు లేక ధాన్యం మ్యాచర్ వచ్చినప్పటికీ కాంటాలు నిలిచిపోయాయని తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో వసతులు కల్పిస్తామన్న ప్రభుత్వం ఎలాంటి వసతులు కల్పించలేదని విమర్శించారు. ధాన్యాన్ని ఆరబోసుకునే ప్లాస్టిక్ పరదాలు లేకపోవడం వల్ల ప్రతి రైతు పరదాలను అద్దెకు తెచ్చుకోవడంతో రైతు రూ.1000 నుంచి రూ.5000 వరకు నష్టపోతున్నార న్నారు. తాలుపట్టే మిషనరీలు సరిగా లేకపోవడం రిపేర్లతో కూడి ఉండడం వల్ల రైతులు ఆవేదన చెందుతున్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించి ఏమాత్రం తరుగు, కోత లేకుండా వెంటనే ధాన్యం కొనుగోళ్ల



ను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో పడిగాపులు పడకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేపాక కుమార్, గుండ్ర రవీందర్, కొంగరి చంద్రమౌజుందార్, చింతల లింగం, రైతులు జగన్మోహన్ రెడ్డి, అశోక్ రెడ్డి, జీవన్ రెడ్డి, శివాజీ, అంజిరెడ్డి, మల్లేశం, రేపాక లింగం పాల్గొన్నారు.

వరి ధాన్యం సేకరణ త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి.

నవతెలంగాణ-తొగుట

వరిధాన్యం సేకరణ త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) శ్రీనివాసరెడ్డి వరిధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తొగుట మండలంలోని మెట్టు బండా రుపల్లి ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రం, ఎల్లా రెడ్డిపేటలోని శ్రీ జగదాంబ పారా బాయిల్డ్ రైస్ మిల్లు ఆకస్మికంగా సందర్శించి వరిధాన్యం కొను గోలును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దగ్గరికి వచ్చినందున వర్షాలు ఎప్పుడైనా కురిసే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సేకరించే ధాన్యం తడిసిపోకుండా రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించిన వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు రవాణా చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. అదేవిధంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల





నుంచి రైస్ మిల్లులకు తరలించేందుకు అవసరమైతే అదనపు హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని వరిధాన్యం కొనుగోలు సెంటర్‌ల ఇంచార్జిలను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా వరిధాన్యాన్ని వెంటనే తీసుకోవాలని రైస్ మిల్లు యాజమాన్యాన్ని ఆదేశించారు.

పంట పొలాలలో జీలుగ విత్తనాలు చల్లుకోవాలి



నవతెలంగాణ-మద్దూరు

రైతులు తమ పంట పొలాల్లో ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న జీలుగా విత్తనాలను చల్లుకోవాలని సర్పంచ్ సుందరగిరి స్రవంతి పరశురాములు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని మర్మముల గ్రామంలోని ఆగ్రోసేవ కేంద్రంలో ప్రభుత్వం నుంచి సబ్సిడీపై వచ్చిన జీలుగా విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మంద సుమన్, ఆగ్రోస్ నిర్వాకుడు బైరగోని వెంకటేష్ ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

గాగిల్లాపూర్‌లో వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని గాగిలాపూర్ గ్రామంలో వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జలాభి షేకం చేశారు. అర్చకుల వేదమంత్రోచ్చరణలతో వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు మూడు రోజులపాటు వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో



ఆలయ నిర్వాహకులు మేక పూజల బుచ్చయ్య, రాములు, కిష్టయ్య, వెంకటరమణ, మల్లేశం, వెంకటయ్య ,లింగయ్య ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి పెద్దమసాన్‌పల్లిలో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-తొగుట

పెద్ద మసాన్ పల్లిలో మంగళవారం నుంచి కంటి వెలుగు శిబిరం ప్రారంభమవుతుందని వైద్య అధికారి డాక్టర్ రాధకిషన్ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మండలం లోని పెద్ద మాసన్ పల్లి గ్రామంలో 23 నుండి 31 వరకు 7 రోజుల పాటు కంటి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రాథమికోన్నత పాఠశాలలో కంటి వెలుగు శిబిరం కొనసాగనుందని అన్నారు. ఈ అవకాశాన్ని 18 సంవత్సరాలు నిండిన గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పూర్వ విద్యార్థి కుమార్తెకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం ఆకునూరు గ్రామం 1998-99 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి మంతపురి రాజు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆయనతో చదువుకున్న తోటి విద్యార్థులు సోమవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన కుమార్తె శరణ్య పేరుపై పోస్ట్ ఆఫీస్‌లో రూ.1 లక్ష



20 వేలు ఫిక్స్ డిపాజిట్ చేసి ఆ కుటుంబానికి డిపాజిట్ కాపీని అందజేశారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

రవీందర్‌కు అభినందనలు



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన పిట్టల రవీందర్‌కు సోమవారం నాచారం టెంపుల్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి అభినందనలు తెలిపారు. పుష్పగుచ్ఛంతో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కొట్టాల యాదగిరి మాట్లాడుతూ మత్స్య కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని ఆయన కోరారు. సిద్దిపేట జిల్లాలో ఉన్న మత్స్య కార్మికులందరినీ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. పిట్టల రవీందర్ కు చైర్మన్ పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

చందాపూర్‌లో కంటి వెలుగు విజయవంతం

నవతెలంగాణ-తొగుట

చందాపూర్‌లో కంటి వెలుగు విజయవంతం చేశామని సర్పంచ్ బొడ్డు నరసింహులు అన్నారు. సోమవారం కంటి వెలుగు ముగింపు సందర్భంగా వైద్య గ్రామ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 4 రోజులుగా గ్రామంలో 600 మందికి కంటి పరీక్షలు చేశారని తెలిపారు. 500 మందికి పరీక్షలు చేసి దగ్గర చూపు వారికి అద్దాలు మందులు ఉచితంగా అందించారన్నారు. వైద్యులు చేసిన సేవ



గుర్తింపుగా సర్పంచ్ డాక్టర్ కిరణ్ కుమారి, ఏఎన్ఎం సుజాత, పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి, అప్తో మెట్రిస్టు సాయిలు, డిఈఓ జ్యోతి, అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్తలు రాజా కళ, భాగ్యలక్ష్మి, వినోద, యాదమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానం చేశారు.

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక: మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం దుబ్బాకలో సుడిగాలి పర్యటన చేశారు. దుబ్బాక పురపాలిక కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ జమదగ్ని సిద్దయోగ మహెూత్సవం లో,మండల పరిధిలోని అప్పనపల్లిలో బీరప్ప కామరాతి కళ్యాణ మహెూత్సవంలో ఎంపీ ప్రభాకర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంపీ ని దుబ్బాక గౌడ సంఘం సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. ఎంపీ వెంట పలువురున్నారు.



బీసీల పట్ల ప్రభుత్వానికి చిన్నచూపు



నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ ప్రభుత్వం బీసీల పట్ల చిన్నచూపు చూస్తున్నదని, బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నదని బీఎస్ఎఫ్ జాతీయ కన్వీనర్ దుద్యాల గంగాధర్ నర్సింహులు అన్నారు. జోగిపేటలో స్థానిక విలేకరులతో సోమవారం ఆయన మాట్లాడుతూ.. దళితులకు దళిత బంధు ఇచ్చారని, 53 శాతంగా ఉన్న బీసీలకు మొండి చెయ్యి చూపించారన్నారు. తక్షణమే బీసీబంధు అమలు చేసి, రూ.12 లక్షల చొప్పున ఇవ్వాలన్నారు. సీఎం కేసీఆర్ కుల వృత్తుల వారికి లక్ష చొప్పున ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించడం బీసీల ఓట్లు కొల్లగొట్టడానికే అన్నారు. బీసీలకు ప్రభుత్వంలో సమన్యాయం జరగడం లేదన్నారు. బీసీలకు కార్పొరేషన్ పదవులు ఇవ్వడం లేదన్నారు. వచ్చే ఎన్నికలో బీసీ ల 53 శాతం ప్రకారం ఎంపీ/ ఎమ్మెల్యే టికెట్స్ అన్ని పార్టీల కేటాయించాలని డిమాండ్ చేశారు.

రైతులకు సబ్సిడీపై జనుము విత్తనాలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలో ఖరీఫ్ సాగు కోసం ప్రభుత్వం సబ్సిడీపై జనుము విత్త నాలు పంపిణీ చేస్తున్నదని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు. న్యాల్కల్ డీసీఎంఎస్ కాంప్లెక్స్‌లో సోమవారం 45 బస్తాల జనుము విత్తనాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. అవసరమైన రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్‌కార్డ్ జిరాక్స్ తీసుకొచ్చి తీసుకెళ్లాలన్నారు. 40 కేజీల బస్తా ధర రూ.1225 గా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పడకంటి వెంకట్, గ్రామాల ఏఈవోలు మమత, షరీఫ్, రైతులు అనిల్, అజీమ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడిగా విజయ్ కుమార్



నవతెలంగాణ-మునిపల్లి

బీఆర్ఎస్ నూతన మండలాధ్యక్షుడిగా మండలంలోని పెద్దలోడి గ్రామానికి చెందిన మాజీ పీఏసీఎస్ చైర్మెన్ వల్ల విజయకుమార్‌ను నియ మించారు. ఈ సందర్భంగా సోమవారం మండలంలోని కంకోల్ గ్రామంలో గల అభిషేక్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా విజయకుమార్‌కు అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం నూతన అధ్యక్షునిగా నియమి ంచిన విజయ్ కుమార్‌కు బీఆర్ఎస్ శ్రేణులు ప్రజాప్రతినిధులు శుభాకాం క్షలు తెలిపారు. అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ.. తనను మునిపల్లి మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించడం ఆనందంగా ఉందన్నారు. అధ్యక్ష పదవి ఎన్ని కకు సహకరించిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నూజివీడు నుంచి మరో 3 కొత్త వరి వంగడాలు

నవతెలంగాణ-గజ్వేల్

నూజివీడు కంపెనీ నుంచి మరో మూడు నూతన పరిశోధక వరి వంగడాలను సోమవారం హైదరాబాద్ నుంచి డిజిటల్ ఫ్లాట్‌ఫాం ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా కంపెనీ అధికారులు మాట్లాడుతూ.. ఎన్‌పీ-7373 ఎన్ఎస్ఎల్ అన్నపూర్ణ, ఎన్‌పి-9359 సంధ్య, ఎన్‌పి-9153 పుష్పల్ అనే మూడు కొత్త పరిశోధన వరి వంగడాలను తీసుకువస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో సాగు చేస్తున్న రకాల కంటే అధికంగా ఈ మూడు రకాల విత్తనాల ద్వారా దిగుబడి వస్తుందన్నారు. ఎన్‌పీ-7373 ఎన్ఎస్ఎల్ అన్నపూర్ణ అనేది నాన్-లాడ్జింగ్ సూపర్ ఫైన్ రైసెం రకం అని.. ఇది ఖరీఫ్, రబీ సీజన్‌లలో నాటు పద్ధతిలోనైనా, లేదా నేరుగా విత్తినా పెరుగుతుందన్నారు. ఎన్‌పీ-9359 సంధ్య అనేది 130-135 రోజుల్లో పక్వానికి వస్తుందని.. చలిని తట్టుకునే సూపర్ ఫైన్ వరి రకం అన్నారు. ఇది ఆగ్ర తెలుగులను సమ ర్థవంతంగా తట్టుకుని రెండు సీజన్‌లలోనూ సాగుకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఎన్‌పి-9153 పుష్పల్ అనేది ముతక ధాన్యం రకం అని.. దీనికి చాలా తక్కువ నిర్వాహణ వ్యయం ఉంటుందన్నారు. రెండు సీజన్‌లలోనూ సాగుకు అనుకూలంగా ఉంటుందని.. 120-125 రోజుల్లో పక్వానికి వస్తుందన్నారు. ఈ మూడు నూతన రకాలు రైతులకు తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు ఇస్తాయన్నారు.

విజయలక్ష్మి ఇండస్ట్రీలో అగ్నిప్రమాదం



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని రాంపూర్ గ్రామంలో గల విజయలక్ష్మి ఇండస్ట్రీలో సోమవారం గన్నీ బ్యాగులకు మంటలు అంటుకో వడంతో పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదం జరిగింది. అగ్ని ప్రమాదంతో దాదాపు రూ. 20 నుంచి 25 లక్షల వరకు నష్టం వాటిల్లినట్టు ఇండస్ట్రీ యాజమాన్యం తెలిపింది. ఇండస్ట్రీలో 600 సంచుల బార్‌దాన్లు కాలిపోయాయన్నారు. విషయం తెల్సుకున్న ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. రాజగోపాల్ పేట పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకొని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కిర్బి కార్మిక సంఘం ఎన్నికల్లో బీఆర్‌టీయూ జెండా ఎగురేస్తాం

- పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- బీఆర్‌టీయూ, బీఎంఎస్, టీఎన్‌టీయూసీ కూటమిగా ఎన్నికల్లో పోటీ



నవతెలంగాణ-పటాన్‌చెరు

పాశమైలారం పారిశ్రామిక వాడలో గల కిర్బి పరిశ్రమలో త్వరలో జరగనున్న కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో బీఆర్‌టీయూ జెండా ఎగురేస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం పటాన్‌చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో కిర్బి పరిశ్రమ బి ఆర్‌టియు, బిఎంఎస్, టిఎన్‌టియుసి కార్మిక సంఘాల ముఖ్య నాయకులతో జరిగిన సమావే శంలో మాజీ కార్మిక శాఖ మంత్రి పెద్దిరెడ్డి ముఖ్య అతి థులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న కిర్బి పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్, టీఎన్‌టీ యూసీ, బీఎంఎస్‌లు కూట మిగా ఏర్పడి పోటీ చేయనున్నట్టు తెలిపారు. కార్మికుల హక్కులు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే బీఆర్ టీయూ, ఈసారి కిర్బీ పరిశ్రమ కార్మికుల సంక్షేమం కోసం కూటమిగా పోటీ చేస్తోందన్నారు. కార్మిక నాయ కుడిగా రాజకీయాల్లోకి వచ్చిన తాను నియోజకవర్గ ంలోని కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామన్నారు. వివిధ పరిశ్రమలో కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం చేయడంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లోను కార్మికులకు ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ పారిశ్రామిక రంగంలో చేపడుతున్న విప్లవత్మక సంస్క రణల మూలంగా అంతర్జాతీయ పరిశ్రమలు తెలంగా ణలో పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. దీని మూల ంగా లక్షలాది ఉద్యోగాలు లభిస్తున్నాయని తెలిపారు. కార్మిక హక్కుల రక్షణకు బి ఆర్ టి యు కృషి చేస్తుందని తెలిపారు. రాబోయే కిర్బీ పరిశ్రమ కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి ఘన విజయం అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సిఐటియు కార్మిక సంఘానికి చెందిన సీనియర్ నాయకులు శ్రీనివ ాస్, సుబ్బారావులు తమ అనుచరులతో ఎమ్మెల్యే సమక్ష ంలో బీఆర్టీయూలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ట ీయూ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, కార్మిక నాయ ుకులు మాధవరావు (బీఆర్‌టీయూ), శ్రీనివాస్ (బీఎంఎ స్), సుదర్శన్(టీఎన్‌టీయూసీ),కార్మికులు పాల్గొన్నారు.

క్రైస్తవుల సంక్షేమానికి కృషి



నవతెలంగాణ-రామచంద్రాపురం

పటాన్చెరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షే మం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాస నసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. రామ చంద్రపురం డివిజన్ పరిధిలో సువార్త ప్రతిధ్వని మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉపవాస ప్రార్థన ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. క్రైస్తవుల సంక్షే మానికి ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులోను క్రైస్తవులకు తగు ప్రాధాన్యత ఇస్తు న్నామన్నారు. పటాన్చెరువు మండ లం ఇంద్రేశం పరిధిలో చర్చి నిర్మాణానికి త్వరలోనే 200 గజాల స్థలాన్ని కేటా యిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ యాద గిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ శుభకార్యాల్లో పాల్గొన్న టీపీసీసీ నాయకులు నరోత్తం



నవతెలంగాణ-జహీరాబాద్

నియోజకవర్గంలోని వివిధ కళ్యాణ మండపాల్లో సోమ వారం జరిగిన పలు వివాహాది శుభకార్యాలకు టీపీసీసీ నాయకులు వై.నరోత్తం హాజరై వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మొగుడంపల్లి మండలం ఇప్పేపల్లి గ్రామంలో జరిగిన గ్రామ మాజీ సర్పంచ్ అడ్వకేట్ బి.గోపాల్ సోదరుడి కుమా రుని వివాహానికి, కోహీర్ మండలం దిగ్వాల్ గ్రామంలో జరిగిన డి.నర్సింలు కుమారుడి వివాహంలో, గురుజువాడ గ్రామంలో జరిగిన బి.జీవరత్నం కుమారుడి వివాహ కార్య క్రమాల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వ దించారు. ఆయన తోపాటు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి.నాగిశెట్టి, మండల కో ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్,మాజీ సర్పంచ్ మహ బూబ్ పటేల్, గౌసోద్దీన్ పటేల్, క్రిష్ణ, ప్రశాంత్, జైపాల్, షాహిద్ పటేల్, రాజేందర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మల్లన్న ఆలయంలో కాట శ్రీనివాస్‌గౌడ్ పూజలు



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని అండూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా కొనసాగుతున్న మల్లన్న స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. భగవంతుని దీవెనలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖ సంత ోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో జిన్నారం మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంగు రమేష్, సోలక్‌పల్లి సర్పంచ్ దాస రి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డె క్రిష్ణ, గడ్డపో తారం ఎంపీటీసీ జనాబాయి, వైస్ ప్రెసిడెంట్ రాజు గౌడ్, జనరల్ సెక్రటరీ సత్య నారాయణ, గ్రామాధ్యక్షుడు పర్వ తాలు, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పరిహారాలు ఇవ్వకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం

ఆర్‌అండ్‌ఆర్ కాలనీ, ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామస్తులు



నవతెలంగాణ-తొగుట

గ్రామం ఖాళీ చేసి దాదాపుగా రెండున్నర ఏండ్లు కావ స్తున్నా నేటికి తమ పరిహారాలు, ప్యాకేజీలు ఇవ్వడం లేదని.. పదిరోజుల్లో తమకు రావాల్సిన పరిహారం రాకుంటే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ, ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామస్తులు హెచ్చరించారు. సర్పంచ్ దామ రంచ ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన గ్రామ సభలో పలువురు గ్రామస్తులు వారి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం ఖాళీ చేసి దాదాపుగా రెండున్నర ఏండ్లు కావస్తున్నదని.. గ్రామం ఖాళీ చేసే సమయంలో ఒక నెల వరకు పరిహా రాలు, ప్యాకేజీలు ఇస్తామని అధికారులు చెప్పారని గుర్తు చేశారు. అయినా నేటికి పరిహారం అందలేదని వాపోయా రు. అధికారులు చుట్టూ తిరుగుతున్నా ఏ మాత్రం పట్టిం చుకోవడం లేదన్నారు. ప్రస్తుతం 800 ఓపెన్ ప్లాట్లు, 408 డబుల్ బెడ్ రూంలు ఇచ్చారని..18 ఏండ్లు పైబడిన, పిడిఎఫ్ ప్యాకేజీలు 150 రావాల్సి ఉందన్నారు. 65 ఏండ్లు దాటిన వారు 125 మందికి రావల్సిఉందన్నారు. అధికారు లకు నచ్చిన వారికి, 60 ఏండ్ల క్రితం ఊరు విడిచి వెళ్లిపో యిన వారికి, అమెరికా వెళ్ళిన వారికి, లోకల్, నాన్‌లోకల్ అనకుండా ఇస్తున్నారని ఆరోపించారు. వారు కోరుకున్న స్థలంలో ప్లాటు రిజిస్ట్రేషన్ చేస్తూ, మిగతా వారి గురించి అడుగుతే పై అధికారుల నుండి ఫోన్లు రావడంతో వారికి ఇస్తున్నామని చెబుతున్నట్టు ఆరోపించారు. 65 ఏండ్ల వారి గురించి అడిగితే రూ. 7.50 లక్షలు ఇస్తామని గతంలో చెప్పి, ప్రస్తుతం అధికారులకు నచ్చిన వారికి ప్యాకే జీ ఇచ్చు కుంటూ ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయడం ఏమి టని ప్రశ్నించారు. ఒకే గ్రామంలో ఈ తేడాలు ఎందుకో చెప్పాలన్నారు. ప్రస్తుతం ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో జరిగిన పనులు నాణ్యత లేని పనులు జరుగుతున్నాయన్నారు. తమకు రావాల్సిన పరిహారాలు, ప్యాకేజీలు 10 రోజుల వరకు ఇవ్వని ఎడల కలెక్టర్ ఆఫీసు ముట్టడిస్తామని హెచ్చరించారు.

రింగురోడ్డుతో వ్యాపారులకు నష్టం



నవతెలంగాణ-గజ్వేల్

రింగురోడ్డు ఏర్పాటుతో వాహనాలన్నీ ఫ్లైఓవర్‌పై నుంచి వెళ్తుండడంతో.. ప్రజ్ఞాపూర్ పట్టణ ంలోని వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని నావా రం డైరెక్టర్ మామిడి నరేష్ గౌడ్ అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రజ్ఞాపూర్ మీదుగా వెళ్లే వాహనాలు, వివిధ ప్రాం తాల ప్రయాణికులు ఫ్లైఓవర్ పైన నుంచి వెళ్తున్నా ని దీంతో చిరు, పెద్ద వ్యాపారులకు నష్టాలు వస్తు న్నాయన్నారు. గతంలో వ్యాపారులు ప్రజ్ఞాపూర్ పట్టణం నుంచి వెళ్లగా.. వ్యాపారం బాగా నడిచే దని ప్రస్తుతం రింగ్ రోడ్డు ఏర్పాటు చేయడంతో వారికి తీవ్ర నష్టాలు వస్తున్నాయన్నారు.

ఆలయాల ఏర్పాటుకు సంపూర్ణ సహకారం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అంది స్తానని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న బసవేశ్వరస్వామి ఆలయ చౌకోటు ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా ఆయన ము ఖ్య అతిథిగా పాల్గొని గుమ్మం పూజలు నిర్వ హి ంచారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. బసవేశ్వర ఆలయంతో పాటు వీరాంజనేయ స్వామి, భ్రమరాంబిక ఆల యాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అంది స్తామ న్నారు. ఆలయ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు భాగ స్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థా నిక నాయకులు వెంకటయ్య, లింగస్వామి, నర సింహ, వెంకటేష్, సత్యన్న చంద్రశే ఖర్, సంజీ వ్, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నవ తెలంగాణ-మద్దూరు

మండలంలోని 16 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మంగళవారం ఉదయం 11 గంటలకు పంపిణీ చేయనున్నట్లు తహసిల్దార్ భూపతి సోమవారం విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లద్నూర్ 3, సలాక్ పూర్ 5, నర్సాయపల్లి 3, రేబర్తి 2 , ధర్మారం 1, వల్లంపట్ల 1, మర్మముల 1, మొత్తం 16 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను తహసిల్దార్ కార్యాలయంలో పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు

అనుమతి లేకుండా నడిపిస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణంలో పర్మిషన్ లేకుండా చలామానవుతున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలో పరిమిషన్ లేకుండా ఒక స్కూల్ పేరిట రెండు, మూడు స్కూలు నడుపుతున్న, అడ్మిషన్లు తీసుకుంటున్న వారిపై డీఈవో, ఎంఈఓ లు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో డి ఈ ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు.

పోలీసు బందోబస్తుతో ప్రజావాణి



నవ తెలంగాణ కొండపాక

సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమాన్ని పోలీసు బందోబస్తు తో నిర్వహించారు గతంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కొందరు బాధితులు పెట్రోల్ బాటిల్లతో ప్రజావాణి కార్యక్రమంలో ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించారు దానిని దృష్టిలో ఉంచుకొని సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన ప్రజలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే లోనికి అనుమతించారు

పోస్టాఫీసులో మహిళా సమాన్ సేవింగ్



నవతెలంగాణ-చేర్యాల

కేంద్ర ప్రభుత్వం పోస్ట్ ఆఫీస్‌లో మహిళల కోసం మహిళా సమాన్ సేవింగ్ సర్టిఫికెట్ ఖాతాను ప్రవేశపెట్టిందని పోస్టల్ అసిస్టెంట్ సూపర్నెంట్ మూల రమాదేవి తెలిపారు. మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ లో సోమవారం నిర్వహించిన సమావేశంలో రమాదేవి మాట్లాడుతూ మహిళలు ఈ ఖాతాలో రెండు సంవత్సరాల కోసం రూ.1000 నుండి రూ.2 లక్షల వరకు ఫిక్స్ డిపాజిట్ చేసుకొని 7.5 శాతం వడ్డీ పొందవచ్చని తెలిపారు. వయస్సుతో నిమిత్తం లేకుండా ఈ ఖాతాను తీసుకోవచ్చని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సబ్ పోస్ట్ మాస్టర్ దిలీప్, మెయిలోవర్స్ ఇయర్ బిక్షపతి, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

నవ తెలంగాణ కొండపాక



గజ్వేల్ పట్టణంలోని అర్హులందరికీ డబుల్ బెడ్ ఇండ్లు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజావాణిలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో ఇండ్లు లేని నిరుపేదలు ఉండకూడదని పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని అన్నారు గత ప్రభుత్వం ఇచ్చిన సుమారు 2300 ఇంటి పట్టా సర్టిఫికెట్లు ఉన్న స్థలం మీద నుండి పేదలను తొలగించి ఆ ప్రాంతంలో మీకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఇల్లు లేని నిరుపేదలు ఉండకూడదు అంటూ 5000 మందికి ఇండ్లు నిర్మించి ఇస్తామని 2018 సంవత్సరంలో ముఖ్యమంత్రి గారు వాగ్దానం చేయడం జరిగింది ప్రస్తుతం గజ్వేల్ పట్టణంలో దానికి భిన్నంగా జరుగుతున్నది డబల్ బెడ్రూం ఇల్లు కావాలని రోజువారి కూలీలు,ఆటో,హమాలీ ,భవనిర్మాణం , బీడీ, టైలర్, కాంట్రాక్టు కార్మికులు చిన్న వ్యాపారస్తులు తదితరకాల పనిచేసే పేదల తో పాటు ఇతరులు మొత్తం 3150మంది దరఖాస్తులు చేసుకోవడం జరిగింది రెండు మూడు దఫాలుగా సర్వే నిర్వహించి 1550 మందిని ఎంపిక చేసి వాటిలో నుండి కూడా 1100 మందిని డ్రా తీసి గతంలో పట్టా సర్టిఫికెట్లు ఉన్నవారికి,అద్దెకు , గుడిసెల్లో ఉన్నవారికి వాళ్లకు డబల్ బెడ్రూమ్ ఇల్లు ఎంపిక చేయకుండా , సుమారు 40 నుంచి 50% మందికి సొంత ఇండ్లు ఆస్తులు కలిగిన వారిని డబల్ బెడ్ రూమ్ లను ఎంపిక చేయడం జరిగింది డ్రా తీసిన సందర్భంలో కూడా నంబర్లు రాసి ఇచ్చిన వారి పేర్లు కూడా అనేకం మాయమయ్యాని అన్నారు డబల్ బెడ్ రూమ్ ఎంపికలో అనేక రూపాలలో అవకతవకలు జరిగినవి నిరుపేదలను మోసం చేయడం జరుగుతుంది తప్పులు తడకగా డబల్ బెడ్ రూమ్ ఎంపిక జరిగినది జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది గత 20 సంవత్సరాల పైబడి అద్దెకు ఉంటూ రెక్కల కష్టంపై రోజువారి కూలి, ఉపాధి పై ఆధారపడి స్థిరా నివాసం ఏర్పాటు చేసుకున్న గజ్వేల్ అభివృద్ధిలో భాగస్వామ్యం అయిన అనేకమంది అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపీక లో అన్యాయం జరిగినది ముఖ్యమంత్రి గారు ప్రాతినిధ్యం కేంద్రం గజ్వేల్ పట్టణంలో ప్రజలకు న్యాయం జరగడం లేదని అన్నారు వెంటనే జోక్యం చేసుకొని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు జరపాలని ఇండ్లు లేని పేదలందరికీ న్యాయం చేయాలని సమగ్రంగా సర్వే నిర్వహించి 120 గజాల స్థలం లేదా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటచారి పద్మ నర్సింలు మహేందర్ కవితా శివ నరహరి కిష్టయ్య శోభ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం నీళ్లు రావడం లేదు

నిజాంపేటలో ఎండిన చెరువులు

నవతెలంగాణ- నిజాంపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం నీటితో చెరువులు, కుంటలను నింపాలని వేలాది కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. కోటి ఎకరాల మాగాణి చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని ప్రకటించారు. మండలంలో మొత్తం దాదాపు 35 వరకు చెరువు కుంటలు ఉంటాయి. కేవలం రెండు కుంటలు, రెండు చెరువులను మాత్రమే నీటితో నింపారు. ఇంకా కొన్ని చెరువులను నింపలేదు. మండల పరిధిలోని బచ్చు రాజు పల్లి , జడ్చెరువు, తిప్పనగుల్ల గ్రామాలకు మాత్రమే నీళ్లు వచ్చాయని, మిగతా గ్రామాల పరిస్థితి ఏమిటని? రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాళేశ్వరం నీటితో రాష్ట్ర రైతుల కష్టాలు తీరుతాయనుకుంటే ఇప్పటికీ కల నెరవేరలేదని మండల రైతులు ఆరోపిస్తున్నారు. కొండపోచమ్మ మల్లన్న సాగర్ లాంటి డ్యాములను నిర్మించి చెరువులకు నీళ్లు రాకపోతే ఏం లాభమని చర్చించుకుంటున్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి వెంటనే స్పందించి నిజాంపేట మండలంలోని చెరువులకు నీరు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు.

చెరువులను వెంటనే నింపాలి



సీఎం కేసీఆర్ కాళేశ్వరం నీటితో చెరువులు కుంటలు నింపాలని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా ఫలితం దక్కడం లేదు. అధికారుల్లో సమన్వయం లేక ఇప్పటికి చెరువులలోకి నీళ్లు రాలేదు. మల్లన్న సాగర్ కొండపోచమ్మ కాల్వలు ఇంకా పూర్తి కాలేదు. ఇప్పటికైనా మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి స్పందించాలి.

– పంజా మహేందర్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి

ఎమ్మెల్యే, ఎంపీలను అవమానిస్తున్న అధికారులు

నవతెలంగాణ-మద్దూరు



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫొటోలు లేకుండా ప్రొటోకాల్ విస్మరిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆధ్వర్యంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనగామ నియోజకవర్గంలో ఉన్న మద్దూరు మండలాన్ని సిద్దిపేట జిల్లాలో చేర్చారు. మద్దూరు మండలంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించే ప్రదేశంలో సీఎం కేసీఆర్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఫొటోలు తప్ప ప్రజల చేత ఎన్నుకోబడిన స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డిల ఫొటోలు లేకుండా అధికారులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ఏం సంకేతం ఇస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులను ప్రజల నుంచి దూరం చేసేందుకే అధికారులు కుట్ర పన్నుతున్నారా లేక ప్రభుత్వం కుట్ర పన్నుతోందా? అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడడం సరైనది కాదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కంటి వెలుగు కార్యక్రమం దగ్గర ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు మండల స్థాయి అధికారులు ఏర్పాటు చేశారా అని అడిగితే అవి మాకు ఎలాంటి సంబంధం లేదని, జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఫ్లెక్సీలు వచ్చాయని అధికారులు తెలుపుతున్నారు. ఫ్లెక్సీలలో స్థానిక ప్రజాప్రతినిధుల ఫొటోలు లేకపోవడం ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ - దుబ్బాక రూరల్

గ్రామీణ ప్రాంతాల్లో ఐకేపీ వీవోఏలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలురకాల డిమాండ్లతో కూడిన పత్రాన్ని సోమవారం దుబ్బాక మండలంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వీవోఏ దుబ్బాక మండల అధ్యక్షురాలు పద్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఐకేపీ వీవోఏ లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.గత 20 ఏళ్లుగా జీతాలు లేకుండా పని చేశా%శీ% ... తెలంగాణ ప్రభుత్వం వచ్చాక తమను వివోఏ లుగా 3900 రూ. ల గౌరవ వేతనం కల్పించింది. కానీ నేడు ఆ డబ్బులతో కుటుంబ పోషణ ఇబ్బంది అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తమని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, గౌరవ వేతనాలు అందేలా చూడాలని మెదక్ ఎంపీ కి వినతి పత్రం అందించామన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేలా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారని వారు తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జామున, కార్యదర్శి సుజాత, కోశాధికారి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బాబు,సహాయ కోశాధికారి తదితరులు ఉన్నారు.